

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
12 పేజీలు , సోమవారం | నవంబర్ 20, 2023 | www.navatelangana.com

ఆధునికత సాంకేతికతతో గ్లామ్ ఈస్తటిక్స్



వివరాలు 8లో

కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకూ మేలు

- మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి వజ్రేష్ యాదవ్
- కాంగ్రెస్‌దే అధికారం.. ▸ మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

వివరాలు 7లో

గెలుపు వారి చేతిలోనే..!

- అభ్యర్థుల గెలుపోటముల్లో వారే కీలకం
- అన్ని పార్టీల్లోని ద్వితీయ శ్రేణి నాయకత్వంపై పార్టీల నజర్
- ఓటర్లను తమవైపు తిప్పుకోవడంలో ముఖ్య పాత్ర



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎన్నికల్లో ఓట్లు రాబట్టడంలో సెకండ క్యాడర్ నేతలు కీలకంగా మారుతున్నారు. ఏ ఇంట్లో ఎన్ని ఓట్లు ఉన్నాయో..ఏ సామాజిక వర్గానికి చెందిన ఓట్లు ఎన్ని ఉన్నాయో,ఎవరూ మనకు అనుకూలమో.. ఎవరూ వ్యతిరే కమోఅనే పూర్తి సమాచారాన్ని సేకరించడంలో వీరు కీలక భూమిక పోషిస్తున్నారు. కులాల వారిగా ఓటర్ల వివరాలు సేకరించడంతో పాటు అది తమకు అనుకూలంగా మల్చుకునేందుకు ద్వితీయ శ్రేణి నాయకులు పనిచేస్తున్నారు. ప్రధానంగా ఎన్నికల బరిలో ఉండే అభ్యర్థులు ప్రతీ బస్తీ, కాలనీకి వెళ్లి చక్రంతిప్పలేరు..ఇందుకుసెకండ్ క్యాడర్ నేతలే ప్రధానాధారం. ఎన్నికల వ్యూహా ల్లో వీరే అద్వి తీయమైన వ్యూహాలు రచిస్తున్నారు. దీంతో ఆయా పార్టీల అభ్యర్థులు ఎన్నికల్లో సునాయసంగా గెలిచేం దుకు అవకాశం ఉంటుంది. అందుకని ప్రధాన పార్టీల అభ్య ర్థులు ఇప్పుడం తా రెండవ శ్రేణి నాయకులపైనే దృష్టిసారించారు. మిగతా 9లో

రూ.50.96 కోట్లకుపైగా

నగదు స్వాధీనం

- జిల్లా గ్రీవెన్స్ కమిటీ ద్వారా రూ.40 కోట్లకు పైగా నగదు తిరిగి అప్పగింత
- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్ర శాసనసభ ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా అనేక చోట్ల ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి విస్తతంగా తనిఖీలు నిర్వహిస్తున్నట్టు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ తెలిపారు. ఇప్పటి వరకు అధికారులు, పోలీసులు రూ.50,96,86,905 (యాభై కోట్ల తొంభై ఆరు లక్షల, ఎనభై ఆరు వేల, తొమ్మిది వందల, ఐదు రూపాయలు) నగదును స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. అబ్కారీ (ఎక్సైజ్) శాఖ ఆధ్వర్యంలో రూ.1,90,407 (లక్ష తొంభై వేళా నాలుగు వందల ఏడు) లీటర్ల మద్యం స్వాధీనం చేసుకుని 979 కేసులు నమోదు 426 మందిని అరెస్ట్ చేసినట్టు తెలిపారు.

రూ.40,14,75,823 నగదు తిరిగి అప్పగింత

తనిఖీల్లో స్వాధీనం చేసుకున్న నగదు, ఆభరణాలను సరైన ధృవ పత్రాలను సమర్పిస్తే తిరిగి ఇచ్చేస్తున్నారు. జిల్లా గ్రీవెన్స్ కమిటీ అధికారులు అన్ని రకాల ధ్రువపత్రాలు పరిశీలించి అన్ని రకాల ఆధారాలు సరిగ్గా ఉన్న 347 కేసులకు చెందిన రూ.40,14,75,823 (నలభై కోట్ల పద్నాలుగు మిగతా 2లో

పరిశోధనలే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఓయూ పూర్వ విద్యార్థులు

- పలు ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు కైవసం..
- జీపీ ఆవెన్స్ లైఫ్ సైన్సెస్ ప్రయివేట్ లిమిటెడ్ ద్వారా వ్యవసాయ ఉత్పత్తులు
- డా.జి.ప్రభాకర్, డా.పి.నరేంద్ర కుమార్

4 లో..

ఏ పార్టీనో చెప్పండి.. అప్పుడు తనిఖీలు చేస్తాం

- మీడియాకు ఎన్నికల విధుల్లో ఉన్న అధికారుల వింత సమాధానం
- మేడ్చల్ అసెంబ్లీ ఎన్నికల అధికారుల తీరుపై ముడిపడిన కాంగ్రెస్ నేతలు



వివరాలు 8లో

6 గ్యారంటీలతో బీఆర్ఎస్‌లో గుబులు : దేప



నవతెలంగాణ-చైతన్యపురి

కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలతో బీఆర్ఎస్‌లో గుబులు మొదలయిందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్‌రెడ్డి అన్నారు. ఆదివారం రామకృష్ణ డివిజన్ గ్రీన్ హిల్స్ కాలనీ, శ్రీ కృష్ణ కాలనీలలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కిచ్చన్న లక్ష్మారెడ్డికి మద్దతుగా భాస్కర్‌రెడ్డి సీపీఐ నాయకులతో కలిసి గడపగడపకు తిరు గుతూ ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఆరు గ్యారెంటీ కార్డు హామీలను ప్రజలకు తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మేజరిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు నల్లెంకి ధనరాజ్ గౌడ్,తలాటి రమేష్, భూపాల్ రెడ్డి, సీపీఐ నరసింహా,యాదయ్య, రాములు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దేశ నిర్మాణంలో టెక్నాలజీ పాత్ర కీలకం

- సైన్స్‌తోనే విప్లవాత్మక మార్పులు
- యువత కలలు సాకారం చేసుకోవాలి
- వృత్తివిద్యా కోర్సును పూర్తి చేసుకున్న గ్రాడ్యుయేట్స్
- బిట్స్ పిలానీలో ఇంటిగ్రేటెడ్ లెర్నింగ్ ప్రోగ్రామ్స్ స్నాతకోత్సవం
- సైయంట్ వ్యవస్థాపక చైర్మెన్, బోర్డు సభ్యుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత బీవీఆర్ మోహన్‌రెడ్డి

8 లో..

మల్లారెడ్డిని ఓడిస్తేనే మేడ్చల్‌కు విముక్తి

- మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి
- ఎమేడ్చల్‌కు డిగ్రీ కళాశాల ఏదీ?
- ఎమ్మెల్యే అభ్యర్థి వజ్రేష్ యాదవ్
- శామీర్‌పేట మాజీ సర్పంచ్ బత్తుల కిషోర్ యాదవ్ బీఆర్ఎస్‌కు రాజీనామా
- సుధీర్‌రెడ్డి, వజ్రేష్‌యాదవ్‌ల సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక



వివరాలు 7లో

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
సోమవారం | నవంబర్ 20 2023 | www.navatelangana.com

పేద ప్రజల సొంతింటి కలను నెరవేరుస్తాం

● బీఎస్పీ ముషీరాబాద్ అభ్యర్థి పోచగారి నరేందర్



నవతెలంగాణ-ముషీరాబాద్

పేద ప్రజల సొంతింటి కల ను నెరవేరుస్తానని బీఎస్పీ ముషీరాబాద్ అభ్యర్థి పోచగారి నరేం దర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నియోజకవర్గంలోని కవాడిగూడ డివిజన్ దోమల గూడలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ. ముషీరాబాద్‌లో పేద ప్రజలకు నేటికీ సొంతింటి కల నెరవేరలేదని గత 30 సంవత్సరాల నుండి కిరాయి ఇండ్లల్లో ఉం టున్నామని, మాకు డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. గెలుపు అనంతరం పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ప్రభుత్వం ద్వారా కట్టించి ఇస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

6 గ్యారంటీ పథకాలతో విజయం తథ్యం



● కాంగ్రెస్ అభ్యర్థి అంజన్ కుమార్ యాదవ్

నవతెలంగాణ-ముషీరాబాద్

కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలు విజయతీరాలకు చేరుస్తాయని ముషీరాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి అంజన్‌కుమార్ యాదవ్ తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం నియోజకవర్గంలోని బోలక్ పూర్ డివిజన్ పద్మశాలి కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంజన్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడి పది సంవత్సరాలు గడుస్తున్న ప్రజలకు ఉపయోగపడే పథకాన్ని ప్రవేశపెట్టలేదన్నారు. కేవలం కమిషన్లకు కక్కుర్తి పడి మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని అప్పులమయం చేశారన్నారు. కాంగ్రెస్ 6గ్యారెంటీ పథకాలకు ప్రజల వద్ద నుంచి విశేష స్పందన లభిస్తుందని, ఈ పథకాలతో విజయం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. ఈ పాదయాత్రలో నాయకులు అనిల్ కుమార్ యాదవ్, అరవింద్ (టిల్లు) యాదవ్, ప్రపుల్ రామ్‌రెడ్డి తదితరు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రూ.50.96 కోట్లకు పైగా నగదు స్వాధీనం

(మొదటిపేజీ తరువాయి)

లక్షల డెబ్బై ఐదు వేల ఎనిమిదివందల ఇరవై మూడు రూపాయలు) తిరిగి అప్పగించినట్టు జిల్లా కలెక్టర్ గౌతమ్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినప్పటి నుంచి అధికారులు, పోలీసులు వాహనాలు, తదితరాలు తనిఖీలు చేపట్టడం, ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేసినట్టు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అనుసరించి రూ.50 వేల కంటే ఎక్కువ నగదు తీసుకెళ్ళరాదని, ఒకవేళ తీసుకెళ్తే అందుకు సరైన ధ్రువపత్రాలు కలిగి ఉండాలని, లేకపోతే నగదును సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి అనుమతుల్లేకుండా నగదు, మద్యం తరలింపుపై నిరంతరం పోలీసులు, ఎన్నికల అధికారులు ప్రత్యేక నిఘా కొనసాగుతుందని తెలిపారు. పట్టుకున్న నగదును అన్ని రకాల రశీదులు, తగిన సాక్ష్యాలతో తిరిగి తీసుకునేందుకు కలెక్టరేట్‌లోని జిల్లా గ్రీవెన్స్ కమిటీ ఎఫ్-12లో గ్రీవెన్స్ కమిటీలో సంప్రదించాలని సూచించారు.

ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే సీ-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయాలి

జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘిస్తే ప్రజలు ఎన్నికల కమిషన్ ప్రత్యేకంగా రూపొందించిన సీ-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ తెలిపారు. సీ-విజిల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదుల్లో ఫిర్యాదుదారు ఫోన్ నెంబర్, వివరాలు లేకుండా ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఎన్నికల సమయంలో డబ్బు, బహుమతులు, మద్యం పంపిణీ, అనుమతి లేకుండా ప్రయివేటు ఆస్తులపై పోస్టర్లు, ప్రచారం, ఓటర్లకు బెదిరింపులు, రాత్రి 10 గంటల తర్వాత ప్రచారం తదితర వాటిపై సీ-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చన్నారు. యువత ఓటు తప్పనిసరిగా వేయాలని, ఓటు వేసే సామాజిక బాధ్యతను ఎప్పటికీ మరువకూడదని పేర్కొన్నారు. సీ-విజల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులకు 100 నిమిషాల్లో చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. ఎన్నికల్లో విద్వేష ప్రసంగాలు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన, అక్రమ డబ్బు, మద్యం పంపిణీ, ఇతర ఉల్లంఘనలపై సీ-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని, ఫిర్యాదుదారుని ఫోన్ నెంబర్, వివరాలు గోప్యంగా ఉంటాయని తెలిపారు. ఎన్నికల సమయంలో ఓటర్లను మభ్యపెట్టేందుకు ఎవరైనా అక్రమంగా నగదు, మద్యం, ఇతర వస్తువులను పంపిణీ చేయడం, ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘిస్తే వాటిని లైవ్ ఫొటోలు, లైవ్ వీడియోలు తీసి సీ-విజిల్ యాప్ ద్వారా పంపాలని తెలిపారు. సీ-విజిల్ యాప్ ద్వారా అందిన ఫిర్యాదులపై వంద నిమిషాల్లో సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటారని, లైవ్ ఫోటోలు, వీడియోలను తీసేటప్పుడు, అప్లోడ్ చేసే సమయంలో జీపీఎస్ ఆన్‌లో ఉంచాలని తెలిపారు. జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ ద్వారా ఆటోమేటిక్‌గా లోకేషన్ నమోదవుతుందని తెలిపారు. సభలు, సమావేశాల్లో విద్వేషపూరిత ప్రసంగాలు చేసినా, పార్టీ అభ్యర్థులు పంచే డబ్బులు, మద్యం, బహుమతులు లాంటి వివరాలను, అనుమతి లేకుండా ర్యాలీలు నిర్వహించినా, ఇతర ఎన్నికల ఉల్లంఘనలపై లైవ్ ఫొటోలు, వీడియోలు సీ-విజిల్ యాప్ ద్వారా పంపాలని తెలిపారు. జిల్లాలోని యువత సీ-విజిల్ యాప్‌ను ఉపయోగించి ఎన్నికల్లో జరిగే అక్రమాలను, ఉల్లంఘనలను తమ దష్టికి తీసుకుని రావాలని, 24 గంటలు కలెక్టరేట్‌లోని జిల్లా ఫిర్యాదుల పర్యవేక్షణ కేంద్రం నుంచి సీ-విజిల్ యాప్ ఫిర్యాదులపై పర్యవేక్షణ చేస్తామని చెప్పారు. ఇప్పటి వరకు సీ-విజిల్ యాప్ ద్వారా 243 కేసులు నమోదు కాగా, వాటిని ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులు పరిష్కరిస్తారని కలెక్టర్ గౌతమ్ తెలిపారు.

బీసీలకు ద్రోహం చేసే రాజకీయ పార్టీలను బొందపెడతాం

● బీసీ కుల గణన వెంటనే చేపట్టాలి
● తొలగించిన 26 బీసీ కులాలను వెంటనే తిరిగి చేర్చాలి
● బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

26 బీసీ కులాలను రాష్ట్ర బీసీ జాబితా నుండి తొలగించి, రాష్ట్రంలోని బీసీలకు అన్ని విధాలా అన్యాయం, ద్రోహం చేసిన రాజకీయ పార్టీలను ఈ అసెంబ్లీ ఎన్నికల్లో బొందపెడతామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య మండిపడ్డారు. ఈ మేరకు ఆదివారం బషీర్ బాగ్ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ రాష్ట్ర తొలగించబడిన 26 బీసీ కులాల పోరాట సమితి అధ్యక్షులు ఆళ్ల రామకృష్ణ అధ్యక్షత నిర్వహించిన సమావేశానికి ఆర్.కృష్ణయ్య ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ తొలగించిన వెనుకబడిన 26 కులాలను రోజుల లోపు బీసీ జాబితాలో కలపాలని సీఎం కేసీఆర్‌ను డిమాండ్ చేశారు. ఇప్పటికే విద్య, ఉపాధి, ఉద్యోగాల్లో ఎంతో నష్టపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. తల్లి దండ్రులు బీసీలుగా ఉంటే పిల్లలు ఓసీలు ఎలా అవుతారని ఆయన ప్రశ్నించారు. బీసీల ను విభజించి అధికారంలోకి వస్తామంటే బీసీలు ఊరుకోరని తరిమి తరిమి కొడుతారని హెచ్చరిం చారు. రాష్ట్రంలోని బీసీలందరు ఏకమై బీసీ వ్యతిరేక విధానాలకు పాల్పడే రాజకీయ పార్టీలకు ఈ అసెంబ్లీ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఏ పార్టీకి మద్దతు తివ్వాలనే విషయం నాలుగు రోజుల్లో ప్రకటిస్తామని తెలిపారు. డిసెంబర్ 13, 14న జరగనున్న పార్లమెంట్ సమావేశాల నేపథ్యంలో బీసీ కుల గణన చేపట్టాలని డిమాండ్ చేస్తూ 5 వేల మందితో ఢిల్లీలో ధర్నా చేప ట్టనున్నట్లు ఆర్.కృష్ణయ్య ప్రకటించారు. అనంతరం ఆళ్ల రామకృష్ణ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ద్రోహి, దగాకోరు, మోసకారి కేసీఆర్‌ను చిత్తుగా ఓడించి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ ను ఓడించేందుకు 'కేసీఆర్ మోసాల చిట్టా' ఒక కేసీఆర్ 100 అబద్ధాలు' అనే లక్షలాది పాంప్లెంట్లలను పంపిణీ చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి కేసీఆర్ రూ.10 లక్షల అప్పు మిగిల్చాడని అన్నారు. రాష్ట్రంలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో తొలిగించిన బీసీ కులాల జనాభా 20 వేల నుండి 60 వేల వరకు ఉంటుందని, రాజకీయ పార్టీల గెలుపు ఓటమిల ప్రభావితం చేయగల శక్తి తొలిగించిన 26 బీసీ కులాలకు ఉందని ఆయన పేర్కొన్నారు. బీసీ జాబితా నుండి తొలగించిన 26 బీసీ కులాలను తాను అధికారంలోకి వచ్చిన వెంటనే తిరిగి చేరుస్తామని హామీ ఇస్తూ కాంగ్రెస్ పార్టీ తమ ఎన్నికల మ్యానిఫెస్టోలో చేర్చిందని, ఈ అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం తొలిగించిన 26 బీసీ కులాలు కాంగ్రెస్ పార్టీ తరపున ప్రచారం నిర్వహించి, కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తాయని ఆళ్ల రామకృష్ణ తెలిపారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ, తెలంగాణ నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీల వెంకటేష్ ముదిరాజ్, బీసీ నాయకులు సుధాకర్, రాజేందర్, అనంతయ్య, పితాని ప్రసాద్, బిల్ల దీపిక తదితరులు పాల్గొన్నారు.

నీలం మధుకు తెలంగాణ బీసీ సంఘాలు సంపూర్ణ మద్దతు

● ఎన్నికల ప్రచార గోడ పత్రికను ఆవిష్కరించిన బీసీ సంఘాల నేతలు



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

తెలంగాణలో అత్యధిక జనాభా కలిగిన బీసీలను రాజకీయ పార్టీలు మోసం చేశా యని, బీసీలను మోసం చేసిన కాంగ్రెస్, బీఆంఎస్ పార్టీలకు బుద్ధి చెప్పి రాజకీయ పార్టీ లకు అతీతంగా బీసీ ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించుకోవాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ నిరుద్యోగ జేఏసీ చైర్మెన్ నీల వెంకటేష్ పిలుపునిచ్చారు. ఆది వారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు శివ ముదిరాజ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో బీసీ అభ్యర్థుల గెలుపు కోసం బీసీ సంఘాల ఎన్నికల ప్రచార గోడ పత్రికను నీల వెంకటేష్, బీసీ నాయకులు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ నిరంతరం బీసీల ఆత్మ గౌరవం కోసం పోరాటం చేస్తూ బీసీల అభివృద్ధి సంక్షేమం కోసం పరితపించే పటాన్ చెరువు ఎమ్మెల్యే అభ్యర్థి నీలం మధు ముదిరాజ్‌ను రాజకీయ పార్టీలకు అతీతంగా గెలిపించాలని, మధు ముదిరాజ్ కు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి పగిడాల సుధాకర్, బీసీ సంఘం మహిళా విభాగం రాష్ట్ర కన్వీనర్ బిల్లా దీపిక, ప్రజా సమితి అధ్యక్షులు రాజేందర్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శివకృష్ణ, నల్గొండ జిల్లా అధ్యక్షులు నీలం సైదయ్య, స్వామి, మల్లిఖార్జున్, బీసీ రాష్ట్ర నాయకులు బలరాం, ఓయూ జేఏసీ నాయకులు మధు, మహేష్, స్వామి, నాగరాజు, కౌశిక్, పాల్గొన్నారు.

సమాజ చైతన్యం కోసం కవిత్వ సృజన చేస్తున్న కవి నందిని సిద్ధారెడ్డి

● సినారె జీవన సాఫల్య పురస్కారం అందుకున్న నందిని సిద్ధారెడ్డి



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

సమాజ చైతన్యం కోసం కవిత్వ సృజన చేస్తున్న కవి నందిని సిద్ధారెడ్డి అని ప్రముఖ సాహితీవేత్త, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత కె.శివారెడ్డి ఆయనను కొనియాడారు. మహా కవి సినారె కళా పీఠం ఆధ్వర్యంలో ఆదివారం బషీర్ బాగ్ ప్రెస్‌క్లబ్‌లో 'కవి నందిని సిద్ధారెడ్డి సాహిత్య సమాలోచన, మహాకవి సినారె జీవన సాఫల్య పురస్కార ప్రధానోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నందిని సిద్ధారెడ్డికి మహాకవి సినారె జీవన సాఫల్య పురస్కారం ప్రదానం చేశారు. ఈ సందర్భంగా కె.శివారెడ్డి మాట్లాడుతూ ఆధునిక తెలుగు సాహిత్యంలో తనదైన దృక్పథంతో సమాజ చైతన్యం కోసం కవిత్వం సృజన చేస్తున్న కవి నందిని సిధారెడ్డి అని కొనియాడారు. డాక్టర్ ఏనుగు నర సింహారెడ్డి, డాక్టర్ ఎస్.రఘు, డాక్టర్ నాళేశ్వరం శంకరం, విరాహత్‌అలీ, డా.గంటా జలంధర్ రెడ్డి, డా.వి.శంకర్, కందుకూరి శ్రీరాములు, డా.బెల్లంకొండ సంపత్ కుమార్, సోమశిల తిరుపాల్, మల్లెకెడి రాములు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
సోమవారం | నవంబర్ 20, 2023 | www.navatelangana.com

ఆరోగ్య సంరక్షణ కోసం అవగాహన వాక్



నవతెలంగాణ-బంజారా హిల్స్

మారుతున్న జీవన విధానంతో అనారోగ్యాల బారిన పడకుండా నగర ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కలిగించేందుకు గరుడ వేగా ఆధ్వర్యంలో ఆదివారం నక్లేస్ రోడ్డులో నిర్వహించిన 5కే వాక్ నూ ప్రముఖ సినీ దర్శకుడు వీఎన్ ఆదిత్య, సినీనటి మంజుష, గరుడవేగ వ్యవస్థాపకులు రాము దుర్వాసుల ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం ఒత్తిడితో జీవనం సాగించే నగర ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆరోగ్య సంరక్షణకు వాక్ ఏ విధంగా దోహదపడుతుంది అనే అంశాలను వాక్ ద్వారా వివరిస్తున్నట్లు చెప్పారు. రోజులో కనీసం 15 నిమిషాల నడక అనారోగ్యాల బారిన పడకుండా కాపాడుతుందన్నారు. లాజిస్టిక్స్ రంగంలో సేవలందిస్తున్న తాము సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. భవిష్యత్తులో వివిధ రాష్ట్రాలలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను సైతం నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు.

కాంగ్రెస్ అధికారంలో రావడం ఖాయం

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కోట నీలిమ



నవతెలంగాణ-బేగంపేట్

సనత్ నగర్ నియోజకవర్గ సమగ్రాభివృద్ధి సాధించాలని ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కోటా నీలిమ అన్నారు. సనత్ నగర్ నియోజకవర్గంలోని పలు చర్చిలను ఆదివారం డాక్టర్ కోట నీలిమ సందర్శించారు. అనంతరం బన్సిలాల్ పేటలోని ఐడీహెచ్ కాలనీలో భారీగా కాంగ్రెస్ శ్రేణులతో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కోటా నీలిమ మాట్లాడుతూ.. తను సనత్ నగర్‌లోనే ఉంటానని ఎక్కడికి వెళ్లే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. సనత్ నగర్ ప్రజల ప్రేమాభిమానాలు ఎంత గొప్పగా ఉన్నాయని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం బస్తీలను పూర్తిగా విస్మరించిందని తెలిపారు. ఇక్కడ ఎంతమందికి డబుల్ బెరూం ఇండ్లు ఇచ్చారని ప్రశ్నించారు. బస్తీ వాసులకు కనీసం స్వచ్ఛమైన తాగునీరు కూడా అందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో చూసి అధికార పార్టీ నోళ్లు మూతలు పడ్డాయని ప్రకటించారు. ప్రజా సంక్షేమ, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి లక్ష్యంగా మేనిఫెస్టో తయారైందని ప్రకటించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో రావడం ఖాయమన్నారు. ప్రస్తుత ప్రభుత్వంపై వ్యతిరేకత ఉందని తెలిపారు. అర్హులకు కనీసం పథకాలు అందడం లేదని విమర్శించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు చిరంజీవి, రమేష్, మల్లం రమేష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా బన్సీలాల్ పేటలోని ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

'సికింద్రాబాద్'లో హ్యాట్రిక్ పక్కా

- డిప్యూటీ స్పీకర్, బీఆర్ఎస్ అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్



నవ తెలంగాణ-ఓయూ

సికింద్రాబాద్‌లో తమ పార్టీ విజయం ఖాయమని, హ్యాట్రిక్ సాధించానున్నామని, కాలనీలు, బస్తీలనే తేడాలు లేకుండా అన్ని ప్రాంతాలను సరిసమానంగా అభివృద్ధి చేశామని డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల ప్రచారంలో భాగంగా అడ్డగుట్ట డివిజన్ పరిధిలోని లాలాగూడ ప్రాంతం కట్టెలమండి ప్రాంతాల్లో స్థానిక కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి శ్రీనివాస్ తో కలసి పాదయాత్ర నిర్వహించారు. రాజకీయాలకు అతీతంగా వివిధ ప్రాంతాలను అభివృద్ధి చేశామని, సికింద్రాబాద్‌ను అభివృద్ధిలో నడుపుతున్నామని పద్మరావు గౌడ్ అన్నారు. 10 సంవత్సరాల కాలంలో తాము చేపట్టని పనులు లేవని, అన్ని మౌలిక వసతుల పై దృష్టి పెట్టమని తెలిపారు. విద్య, వైద్య రంగాలకు ప్రాముఖ్యతను కల్పిస్తూనే సంక్షేమ కార్యక్రమాల్లో సికింద్రాబాద్‌ను అగ్రభాగంలో నిలిపినట్లు ఆయన పేర్కొన్నారు. అన్ని ప్రాంతాల్లో స్థానికులు పద్మారావుకు స్వాగతం పలికారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు ఈ పాదయాత్రలో పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపునకు ఇంటింటి ప్రచారం

- సికింద్రాబాద్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సంతోష్ కుమార్



నవతెలంగాణ-ఓయూ

అడ్డగుట్ట ప్రజలు కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే అభ్యర్థి సంతోష్ కుమార్ సోదరులు ప్రేమ్ కుమార్, సంజయ్ కుమార్, సోదరికి ఘన స్వాగతం పలికారు. గంగా జమున హెూటల్ నుండి ఇందిరలక్ష్మీ నగర్, శాస్త్రి నగర్, వెంకట్ నగర్, నందానగర్, సాయి నగర్ మీదుగా సుభాష్ బొమ్మ వరకు ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. మరొకవైపు అభ్యర్థి సంతోష్ కుమార్, మాజీ కార్పోరేటర్ అదం ఉమాదేవి ఆదివారం అడ్డగుట్ట, మెటుగూడా ప్రాంతాల్లో పలు చర్చిల్లో తమ ప్రచారం నిర్వహించారు. తమకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడ్డగుట్ట డివిజన్ అధ్యక్షుడు గణేష్ యాదవ్, ఘంట రాజు సాగర్, మూర్తి, సంతోష్, వెలన్, వై కొమరమ్మ, అంజయ్య యాదవ్, నాగేష్, చంద్రకళమ్మ, నర్సమ్మ ,కార్యకర్తలు నాయకులు కాంగ్రెస్ నేతలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మైనార్టీల అభివృద్ధికి బీఆర్ఎస్ కృషి

- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



నవతెలంగాణ-బేగంపేట్

తెలంగాణ ప్రభుత్వం ముస్లిం, మైనార్టీల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందని సనత్ నగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం రాత్రి బేగంపేటలోని ఓల్డ్ కష్టమ్ బస్తీలో నిర్వహించిన భారీ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులకు ఎన్నికలప్పుడే ప్రజలు గుర్తుకొస్తారని అధికారంలో ఉన్నంత కాలం ప్రజలను ఓటు బ్యాంకు లాగా చూశారని, వారి సమస్యల పరిష్కారాన్ని పట్టించుకోలేదన్నారు. 40 సంవత్సరాలుగా తమకు ఖబరస్తాన్ ఏర్పాటు చేయాలని బేగంపేటలోని ముస్లింలు కోరుతూ గతంలో ఈ ప్రాంతం నుండి ప్రాతినిధ్యం వహించిన నాయకులు పట్టించుకోలేదని తెలిపారు. ఈ ప్రాంత ప్రజల ఓట్లతో గెలిచి రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేసిన మర్రి చెన్నారెడ్డి, కేంద్రమంత్రిగా పనిచేసిన ఆయన కుమారుడు మర్రి శశిధర్ రెడ్డిలు ఏనాడూ ప్రజల సమస్యల పరిష్కారం గురించి ఆలోచించలేదని, కనీసం ప్రజలకు అందుబాటులో ఉండేవారు కాదని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతనే అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి ప్రజల సమస్యలను పరిష్కరించినట్లు వివరించారు. ఖబరస్తాన్ సమస్యను సీఎం కేసీఆర్ మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్‌ల దృష్టికి తీసుకెళ్ళి 2 ఎకరాల భూమి కేటాయించడంతో పాటు రూ.3 కోట్ల వ్యయంతో నిర్మాణ పనులను చేపట్టినట్లు వివరించారు. అదేవిధంగా ఓల్డ్ కష్టమ్ బస్తీలో రైల్వే ట్రాక్ పై నుండి రాకపోకలు సాగిస్తూ అనేకమంది మరణించినా నాటి పాలకులు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత అండర్ బ్రిడ్జి నిర్మించి ఈ ప్రాంత ప్రజల ప్రధాన సమస్యను పరిష్కరించామని చెప్పారు. ఎస్ఎన్‌డీపీ కార్యక్రమం క్రింద రూ.45 కోట్ల వ్యయంతో నాలా అభివృద్ధి పనులు చేపట్టి వరద ముంపు సమస్యను శాశ్వతంగా పరిష్కరించామని వివరించారు. ప్రజల సమస్యలను అడ్డం పెట్టుకొని వారు రాజకీయ లబ్ధి పొందే ప్రయత్నం చేశారని ధ్వజమెత్తారు. మళ్ళీ ఎన్నికలు రావడంతో ఓట్లకోసం వస్తున్నారని, ఏం చేశారని నిలదీయాలన్నారు. మతాలు, కులాల మధ్య చిచ్చుపెట్టి లబ్ధిపొందాలని చూస్తున్న బీజేపీకి ఈ ఎన్నికలలో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని చెప్పారు. ముస్లిం మైనార్టీల సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తున్నట్లు చెప్పారు. పేదింటి ఆడపడుచు పెండ్లికి షాదీముబారక్ క్రింద ఒక లక్ష 116 రూపాయల ఆర్థిక అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం అని చెప్పారు. రంజాన్ పండుగను ఘనంగా జరుపుకొనే విధంగా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను చేస్తూ వస్తుందని, పేదలు సైతం పండుగను సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో తోఫా నూతన వస్త్రాలను అందిస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. మసీదులు, ఖబరస్తాన్‌ల అభివృద్ధితో పాటు మౌజమ్ లు, ఇమామ్ లకు ప్రభుత్వం గౌరవాన్ని కల్పించిందని చెప్పారు. సనత్ నగర్ నియోజకవర్గంలో 50 సంవత్సరాలలో జరగని అభివృద్ధిని తొమ్మిదిన్నర సంవత్సరాలలో చేశామని తెలిపారు. తాను నిరంతరం ప్రజల మధ్యనే ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ వస్తున్నానని చెప్పారు. ఎవరికి ఏ అవసరం వచ్చినా నేనున్నాను అనే భరోసాను నియోజకవర్గ ప్రజలకు కల్పించానన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని బలపర్చాలని, కారు గుర్తుపై ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో హజ్ కమిటీ ఛైర్మన్ సలీం, వక్ఫ్ బోర్డ్ ఛైర్మన్ మసి ఉల్లా ఖాన్, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి తలసాని సాయి కిరణ్ యాదవ్, కార్పొరేటర్ టి.మహేశ్వరి శ్రీహరి, మాజీ కార్పొరేటర్ ఉప్పల తరుణి, నాయకులు శ్రీనివాస్ గౌడ్, శ్రీహరి, ఆరీఫ్, నరేందర్, శేఖర్, అఖిల్, అబ్బాస్, సాజీద్ అలీ, వాహిద్ తదితరులు పాల్గొన్నారు.

పిల్లల కంటి సమస్యలపై అవగాహన అవసరం

- ఎల్‌వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ డాక్టర్ మంజు భాటే



నవతెలంగాణ-బంజారా హిల్స్

పిల్లల్లో రిఫ్రాక్టివ్ ఎర్రర్ (వక్రీభవన లోపాలు)పై అవగాహన తప్పనిసరని ఎల్‌వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ సీనియర్ పీడియాట్రిక్ నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ మంజు భాటే తెలిపారు. చిల్డ్రన్స్ ఐ కేర్ వీక్‌లో భాగంగా బంజారా హిల్స్ లోని ఆసుపత్రిలో ఆదివారం ఉదయం కల్లం అంజి రెడ్డి క్యాంపస్ దగ్గర చిల్డ్రన్స్ ఐ కేర్ వాక్‌నూ ఎల్‌వీ ప్రసాద్ నేత్ర విజ్ఞాన సంస్థ ఆసుపత్రి నుండి కేటీఆర్ పార్కు వరకు ర్యాలీ నిర్వహించి నగరంతోపాటు తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా మంజు భాటే మాట్లాడుతూ... వారం రోజుల పాటు జరిగిన ఈ వేడుకలు పిల్లల్లో రిఫ్రాక్టివ్ ఎర్రర్ పై అవగాహన కోసమేనన్నారు. ఎటువంటి కంటి సమస్య ఉన్నా తక్షణమే కంటి నిపుణుడిని సంప్రదించాలన్నారు. రిఫ్రాక్టివ్ ఎర్రర్ ఉంటే టెలివిజన్ చూడటంలోనూ బ్లాక్ బోర్డ్‌ను స్పష్టంగా చూడటంలోనూ ఇబ్బంది ఉంటుందన్నారు. తరచూ తలనొప్పి, కళ్ళు చిట్లడం, కళ్ళు పిసకడం తదితర సంకేతాలు ఉంటే సరైన కంటి సంరక్షణ తప్పనిసరన్నారు. రోగ నిర్ధారణ, చికిత్స చాలా ముఖ్యమన్నారు. ఒకటి, మూడు, ఐదేళ్ల వయస్సులో కంటి పరీక్షలు సిఫార్సు చేయనున్నామని చెప్పారు. అద్దాలు లేదా కాంటాక్ట్ లెన్సులు రిఫ్రాక్టివ్ ఎర్రర్‌ను సమర్థవంతంగా పరిష్కరించగలవని తెలిపారు. ప్రిస్క్రిప్షన్‌లో మార్పులను పర్యవేక్షించడానికి రెగ్యులర్ ఫాలో అప్‌లు అవసరమన్నారు. పిల్లలలో రిఫ్రాక్టివ్ ఎర్రర్ పై ఎల్‌వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ సూచించిన ఈ నివారణ చర్యలు పాటించాలన్నారు. అనంతరం పీడియాట్రిక్ ఆప్తాల్మాలజిస్ట్ డాక్టర్ రోహన్ నలవాడే మాట్లాడుతూ మయోపియాతో బాధపడుతున్న పిల్లలు తీవ్రమైన కంటి వ్యాధులకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. రిఫ్రాక్టివ్ ఎర్రర్ రకాలు మయోపియా (సమీప దృష్టిలోపం), హైపర్‌మెట్రోపియా (దూరదృష్టి), ఆస్టిగ్మాటిజం (కంటిని ఒక దిశలో బాగా కేంద్రీకరించడం) ఉన్నాయన్నారు. పిల్లలు తరచూ రోజువారీ పనులతో పోరాడుతున్నారని తెలిపారు. చదివేటప్పుడు తలనొప్పి, కంటి అలసట ఉంటుందన్నారు. రిఫ్రాక్టివ్ ఎర్రర్ కు అనుగుణంగా మెల్లకన్ను కూడా వృద్ధి చెందవచ్చని తెలిపారు.

వీనుల విందుగా శోభన్ సినీ గాన లహరి



నవతెలంగాణ-కల్చరల్

శోభన్ మ్యూజిక్ ఫీస్ట్ (ఎస్.ఎం.ఎఫ్) సంస్థ నిర్వహణలో ఆర్.టీ.సీ క్రాస్ రోడ్ వద్దనున్న సిటీ కల్చరల్ సెంటర్ లోని కళా భారతి వేదిక పై తెలుగు హిందీ చిత్ర గీతాల గాన లహరి జరిగింది. ప్రముఖ గాయకులు రేణు క ఇందు నయన, గిరిజ,లలిత, సత్య దీప్తి, శ్రీనివాస్ రెడ్డి, శేఖర్, సంతోష్, డాక్టర్ రాజ్, శ్రీకాంత్, సంపత్, సుభాష్ చంద్ర తదితరులు తమ గానంతో శ్రోతల వీనుల విందు చేశారు. విఖ్యాత సంగీత దర్శకుడు ఇళయరాజా. సంగీత దర్శకత్వంలో ప్రముఖ గాయకుడు బాలసుబ్రహ్మణ్యం పాడిన మధుర యుగళ గీతాలు సంస్థ స్థాపకుడు శోభన్ బాబు, జ్యోతిర్మయిలు ఆలపించారు. మోహన్ గాంధీ వ్యాఖ్యానం సందర్భ శుద్ధి గా వుంది. ఈ సందర్భంగా సినీ దర్శకుడు రామ్ ఆబ్బరాజు సంస్థ లోగో ను ఆవిష్కరించి శోభన్ బాబు కు శుభాకాంక్షలు తెలిపారు.

పరిశోధనలే లక్ష్యంగా ముందుకు సాగుతున్న

ఓయూ పూర్వ విద్యార్థులు..

- పలు ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు కైవసం..
- 6 పేటెంట్స్ సొంతం, 5 పుస్తకాల ప్రచురణ..
- జీపీ అవెన్స్ లైఫ్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా వ్యవసాయ ఉత్పత్తులు
- ఎకో ఫ్రెండ్లీ ప్రొడక్ట్స్ తయారీ
- డా.జి.ప్రభాకర్, డా.పి.నరేంద్ర కుమార్





నవతెలంగాణ-ఓయూ

మానవ జీవనం, జీవితం అంతా ప్రశ్నల వలయం. ఆ ప్రశ్నల నుండి పుట్టుకొచ్చే అనేకానేక నూతన ఆవిష్కరణలను విరాజిమ్ముతూ ముందుకు సాగుతోంది సైన్స్. జన్మతః ఎవరూ శాస్త్రవేత్తలు కాలేరు. అందుకు తగ్గ అధ్యయనం, నిరంతర పరిశోధనే కొలమానంగా పెట్టుకుని భవిష్యతును అందుకనుగుణంగా తీర్చిదిద్దుకోగలిగిన వారే ఈ పరుగుల ప్రపంచ గమనాన్ని నిర్దేశించగలరు. అటువంటి కోవకు చెందిన వారిలో ఒకరే ఉస్మానియా యూని వర్సిటీ (ఓయు) పూర్వ విద్యార్థులు నెల్లికుదురు మండలం శ్రీరామగిరికి చెందిన డాక్టర్ గాజుల ప్రభాకర్, మహబూబాబాద్ జిల్లా డోర్నకల్‌కు చెందిన డాక్టర్ పాపతోటి నరేంద్రకుమార్.

స్వీయ వ్యవసాయ రంగంలో కలిగిన బాధలకు చెక్ పెట్టేందుకు..

వ్యవసాయ నేపథ్యం కలిగి, వ్యవసాయ రంగంలోని సాదక బాధకాలు అనుభవిస్తూ పెరిగిన వీరు పంటల సాగులో కీటకాలు, తెగుళ్ల వల్ల తీవ్రంగా నష్టపోతున్న అన్నదాతల గుండె కోతలను గుండెల్లో పెట్టుకుని తమ వంతుగా రైతన్నల కోసం ఏదైనా చేయాలన్న దృఢమైన సంకల్పంతో నడుం కట్టి ఆ దిశగా ముందుకు సాగుతున్నారు. ఇరువురు యువ శాత్రవేత్తలు.

సీసీఎంబీలో పరిశోధనలు చేస్తున్న డా.గాజుల.ప్రభాకర్

డాక్టర్ గాజుల ప్రభాకర్ ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి వృక్ష శాస్త్రంలో పీహెచ్ డీ చేశాడు. ఓ వైపు పరిశోధనలు సాగిస్తూనే మరోవైపు తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించిన ప్రభాకర్ అధ్యపకుడిగా మూడేళ్ళ పాటు కోఠి ఉమెన్స్ కాలేజీలో, ఆ తర్వాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో పనిచేశాడు. ప్రస్తుతం సెంటర్ ఆఫ్ సెల్యులార్ అండ్ మొలిక్యులార్ బయాలజీ (ఏఐసీ-సీసీఎంబీ)లోని బీఐఆర్ఏసి-ఎస్‌పీఏ ఆర్ఎస్‌హెచ్ ఫెలోషిప్‌లో పరిశోధన కొనసాగిస్తున్నాడు.



కోడి ఈకలతో ఎరువులు తయారీ చేసిన డా.పాపతోటి. నరేంద్ర కుమార్

డాక్టర్ పాపతోటి నరేంద్రకుమార్ ఉస్మానియా వర్సిటీ నుండి మైక్రోబయాలజీలో పీహెచ్‌డీ చేశాడు. గతంలో సౌభాగ్య బయోటెక్ కంపెనీలో రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ విభాగానికి మేనేజర్ గా సేవలందించాడు. కోడి ఈకల తో ఎరువును తయారుచేసి డిపార్ట్మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ నుంచి రూపాయలు 32 లక్షల స్మాల్ బిస్నెస్ ఇన్నోవేషన్ రీసెర్చ్ గ్రాంట్‌ను పొందాడు. ఆయన పరిశో ధనలకు గుర్తింపుగా థాయిలాండ్ సుర నరీ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ క్రాప్ ప్రొడక్షన్ నుంచి పోస్ట్ డాక్టరల్ ఫెలోషిప్ లభించింది. దాంతో పాటు యువ బయోటెక్ అనే సంస్థ ద్వార ఎంతో మంది ఎంఎస్‌సీ, బీఎస్‌సీ విద్యార్థులకి ప్రాజెక్ట్ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రాం ఇస్తున్నారు. ఇప్పటి వరకు 1500 మంది విద్యార్థులు వీరి సమక్షంలో ప్రాజెక్టులు పూర్తి చేశారు.

వ్యవసాయ ఉత్పత్తుల తయారు..

డా. గాజుల ప్రభాకర్ డా. నరేంద్ర కుమార్ కలిసి శ్రీ జీపి అవెన్స్ లైఫ్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థని స్థాపించి అనేక రకాల వ్యవసాయ సంబంధిత ఉత్పత్తులను తయారు చేస్తున్నారు. వీరు చేసిన పరిశోధనలు 25కి పైగా జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్‌లో ప్రచురితం అయ్యాయి. వీటితో పాటు ఇప్పటివరకు 5 పుస్తకాలను ప్రచురించడంతో పాటు, 6 పేటెంట్లను కూడా పొందారు. మహబూబాబాద్ జిల్లాలో మారుమూల గ్రామా లైన డోర్నకల్, నెల్లికుదురు మండలం శ్రీరామగిరికి చెందిన వీరు వ్యవసాయ రంగంలో మెరుగైన ఫలితాలు సాధించడానికి అనేక పరిశోధనలు చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా కెమికల్ పెస్టిసైడ్ వాడటం వలన మానవులు అనేక రకాల ఆరోగ్య సమస్యలు, క్యాన్సర్ బారిన పడుతున్నారు.

ఎకో ఫ్రెండ్లీ ప్రొడక్ట్స్ తయారు..

పర్యావరణ నష్టం లేకుండా ముందుకు

అంతేకాకుండా వాటి వల్ల పర్యావరణానికి కూడా నష్టం వాటిల్లుతోంది. కావున కెమికల్ పెస్టిసైడ్‌ల వాడకం నిర్మూలించి బయో పెస్టిసైడ్ వాడటం వలన పైన పేర్కొన్న ఆరోగ్య



సమస్యలను అధిగమించి మెరుగ్గా పనిచేసే ఎకో ఫ్రెండ్లీ ప్రోడక్ట్‌ను తయారు చేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం వీరు మిర్చి, మామిడి పంటలపై తీవ్ర ప్రభావం చూపించే నల్ల పురుగును నిర్మూలించేందుకు తీవ్రమైన కృషి చేస్తున్నారు.

30 లక్షల ప్రాజెక్ట్స్ కైవసం

అందులో భాగంగానే ఇటీవలే, కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక సంస్థ ఐఎఫ్‌సీఐ (ఇండస్ట్రియల్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) వెంచర్ క్యాపిటల్ స్కీం కింద దేశవ్యాప్తంగా పరిశోధనలను ఎంపిక చేసి అందించే 30 లక్షలు ప్రాజెక్టును వీరు సాధించారు. బ్యాక్టీరియా మెటబొలైట్ నుండి బయో పెస్టిసైడ్ తయారుచేసి, కెమికల్ పెస్టిసైడ్ కన్నా త్వరగా, మెరుగ్గా పనిచేసే విధంగా తయారు చేయుటకు వారు రూపొందించిన ప్రాజెక్టుకు ఈ గ్రాంట్ మంజూరైంది. వివిధ దశలలో జరిగిన ఎంపిక విధానంలో వారు ప్రతిభను ప్రదర్శించి విజయవంతంగా ప్రాజెక్టు గ్రాంట్‌ను సాధించారు. రెండు తెలుగు రాష్ట్రాల తరపున గ్రాంట్‌కి ఎంపికైన ఏకైక ప్రాజెక్టుగా ఈ ప్రాజెక్టు నిలవడం విశేషం. అంతేకాకుండా, గతంలో కూడా వీరు 50 లక్షల బయో టెక్నాలజీ ఇగ్నిషన్ గ్రాంట్ (బీఐఆర్ఏసీ బీఐజీ)కి ఎంపికై, ప్రస్తుతం దానికి సంబంధించిన పరిశోధనలు కూడా చేస్తున్నారు. ఇటీవలే హెచ్ ఐసిసి నోవోటల్ లో జరిగిన ఐకేఎంసీ 2023 సదస్సులో వీరి పరిశోధనలపై ఇచ్చిన ప్రెజెంటేషన్‌కు తెలంగాణ ప్రభుత్వ పరిశ్రమ, వాణిజ్య, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగాల ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీ జయేష్ రంజన్ చేతుల మీదుగా ప్రథమ బహుమతిగా లక్ష రూపాయల కాష్ ప్రైజ్, అలాగే డిక్కీ ఆధ్వర్యం లో జరిగిన పారిశ్రామికవేత్తల సదస్సులో వీరి పరిశోధనలను గురించి తెలుసుకున్న రాష్ట్ర మునిసిపల్, ఐటీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) వీరిని అభినందించి, వారి పరిశోధనలకు రాష్ట్ర ప్రభుత్వం నుండి తగిన సహకారం అందిస్తామని చెప్పడం ఈ యువ శాస్త్రవేత్తలు అనుకున్నది సాధించడానికి మరింత బలం చేకూరినట్లుగా, రెట్టింపు ఉత్సాహంగా కృషి చేసేందుకు తోడ్పడుతుందని వారి సంతోషాన్ని వ్యక్తం చేశారు.

గెలిపిస్తే కంటోన్మెంట్ అభివృద్ధికి పాటుపడతా

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్య నందిత పాదయాత్ర



నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందిత ఆదివారం రెండో వార్డులో పాదయాత్ర చేపట్టారు. రసూల్‌పూర, ఇందిరమ్మ నగర్, శ్రీలంక బస్తీలో ఇంటింటికీ తిరిగి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా లాస్యనందితకు స్థానికులు స్వాగతం పలికారు. డప్పుదరువులతో ఆ ప్రాంతం హోరెత్తింది. లాస్యనందితను స్థానిక ప్రజలు భారీ గజమాలతో సత్కరించారు. 2వవార్డు పరిధిలోని పలు చోట్ల మైనార్టీలు, మహిళలు ఆమెకు సంపూర్ణ మద్దతు పలికారు. శాలువాలతో సత్కరించి అభిమానాన్ని చాటుకున్నారు. లాస్యనందిత మాట్లాడుతూ కంటోన్మెంట్ నియోజకవర్గ అభివృద్ధి మరింత వేగవంతం కావాలంటే బీఆర్ఎస్‌కే ఓటేయాలని కోరారు. సీఎం కేసీఆర్ ఆశీర్వాదం.. దివంగత ఎమ్మెల్యే సాయన్న చేసిన మంచి పనులే తనను గెలిపిస్తాయన్నారు. అందరి ఆశీర్వాదంతో భారీ మెజార్టీతో గెలిచి, కంటోన్మెంట్ అభివృద్ధికి పాటుపడతానని లాస్యనందిత వెల్లడించారు. పాదయాత్రలో బెవరేజెస్ కార్పొరేషన్ ఛైర్మన్ గజ్జెల నాగేశ్, సీనియర్ నాయకులు దేవేందర్, టీఎన్ శ్రీనివాస్, ముజాయిద్ ఖాన్, నరేశ్, ముక్రం, కుమార్, ఆంజనేయులు, రఫీక్, రవూఫ్, శ్రీనివాస్, మోయిస్, ఇలియాస్, కలీం, నుమాన్ తదితరులు పాల్గొన్నారు.

సంగీత నృత్య రస భరితం బాలల దినోత్సవం





నవతెలంగాణ-కల్చరల్

దాదాపు మూడు వందలమందికి పైగా నృత్య ,సంగీత,జానపద కళాకారులు రవీంద్ర భారతి ప్రధాన వేదిక పై గజ్జల రవళి, రాగ ఆలాపనలతో ప్రేక్షకులను ముగ్ధుల చేశారు. మూడేళ్ల పిల్లల నుండి పది పన్నెండేళ్ళ బాలల వరకూ ఈ మెగా కార్యక్రమంలో పాలు పంచుకొన్నారు. ఏ.బి.సీ ఫౌండేషన్ భారత్ ఆర్ట్స్ అకాడెమీ సంయుక్త నిర్వహణలో భారత్ బాలల దినోత్సవం పేరిట ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ 8గంటలు నిరాటంకంగా సంగీత నృత్య కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో ముఖ్య అతిథులుగా బీసీ కమిషన్ చైర్మెన్ డాక్టర్ వకులాభరణం కృష్ణమోహన్ రావు, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ కొలేటీ దామోదర్ లు పాల్గొని మాట్లాడారు. తెలుగు సంప్రదాయ కళలు ప్రపంచంలో అత్యంత ప్రాచీనమైనవన్నారు. అట్టి శాస్త్రీయ కళలను తమ పిల్లలకు నేర్పిస్తున్న తల్లితండ్రులు గురువులు అభినందనీయులన్నారు. భారత్ ఆర్ట్స్ అకాడెమీ నిరంతరం శాస్త్రీయ కళల వ్యాప్తికి వేదిక కల్పించి కృషి చేస్తున్నారని ప్రశంసించారు. భారత్ వరల్డ్ రికార్డ్స్ అధ్యక్షుడు కె.వి. రమణా రావు అధ్యక్షత వహించిన సభలో నాట్య గురువులు జ్యోతి కులకర్ణి, భార్గవి, ప్రియాంక, కృష్ణ, స్వప్న లత, సురేఖ, సంగీత గురువులు సంగీత సిస్టర్స్, జ్యోతిర్మయి, పూజిత తదితర గురువులను సత్కరించారు. వేదిక పై కాంతి కృష్ణ,రచయిత్రి శశి బాల, షేక్ అబ్దుల్ రెహమాన్,దీపిక, కుమార్ సాను తమ అభినందనలు తెలుపగా భారత్ ఆర్ట్స్ అకాడెమీ అధ్యక్షురాలు లయన్ లలితా రావు,ఏబీసీ ఫౌండేషన్ అధ్యక్షుడు లయన్ కె.వి. రమణారావు, రచయిత మారుతి వరుణ్, నాట్య గురువు మాగంటి వసుధ, మాగంటి విష్ణుతేజ తదితరులు కార్యక్రమాన్ని నిర్వహించారు.

నోరి రఘురామ మూర్తి నాటికల సంపుటి ఆవిష్కరణ



నవతెలంగాణ-కల్చరల్

శ్రీ త్యాగరాయ గానసభలోని కళాలలిత కళా వేదిక పై కల్యాణి కల్చరల్ అసోసియేషన్ నిర్వ హణలో ప్రముఖ కవి గాయకుడు నోరి రఘురామ మూర్తి రచించిన పురుషుల దినోత్సవం, డోంట్ వర్రీ బీ హ్యాపీ రెండు నాటికల సంపుటి ఆవిష్కరణ సభ జరిగింది. ప్రముఖ జర్నలిస్ట్ సూర్య ప్రకాశరావు సభకు అధ్యక్షత వహించి సంపుటిని ఆవిష్కరించి మాట్లాడుతూ రఘు రామమూర్తి వివిధ సాహితీ ప్రక్రియల రచనలో ప్రతిభావంతుడు అనీ గతంలో అరుదైన కవితా ప్రక్రియ గజల్స్‌ను రాశారని గుర్తు చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రముఖ సినీ నిర్మాత తుమ్మలపల్లి రామ సత్య నారాయణకు రఘురామ మూర్తి సంపుటిని అంకితం ఇచ్చారు. సంపుటిని సమీక్షించిన మంజుల సూర్య నాటికలు రెండూ ప్రదర్శన యోగ్యంగా సంభాషణలు శక్తి వంతంగా వున్నాయని వివరించారు. రచయిత లు ఘంట మనోహర్‌రెడ్డి, డాక్టర్ రాధాకుసుమ తమ అభినందనలు తెలిపారు. కార్యక్రమానికి తొలుత రఘు రామ మూర్తి, హేమ కల్యాణి,వల్లి కుమారి, సాయి కుమార్ పాడిన పాటలు ఆకట్టుకున్నాయి. హేమ కల్యాణి నిర్వహణలో కవి సమ్మేళనంలో పది మంది పైగా స్వీయ కవితలు చదివారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
సోమవారం | నవంబర్ 20, 2023 | www.navatelangana.com

కె.యం. ప్రతాప్‌ను కలిసిన చింతల నాగరాజు



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

రంగారెడ్డి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షులు,పెద్దలు, కె.యం. ప్రతాప్‌ని, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కె.పి.విశాల్ గౌడ్‌ని, కాంగ్రెస్ పార్టీ నాయకుడు, కార్మిక నాయకుడు చింతల నాగరాజు కలిశారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించినటువంటి ఆరు గారెంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లి అందరూ సమిష్టిగా కృషిచేసి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోలన్ హన్మంత్ రెడ్డిని అత్యధిక భారీ మెజార్టీతో గెలిపించుకుందామన్నారు.

గాంధీని భారీ మెజారిటీతో గెలిపించాలి



- కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆరెకపూడి గాంధీ ని వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో భారీ మెజారిటీతో గెలిపించాలని హైదర్నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు అన్నారు. హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని గౌతమి నగర్ కాలనీ లో బీఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గ అభ్యర్థి ఆరెకపూడి గాంధీని గెలిపించాలని ఆదివారం బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారంలో ఆయన పాల్గొని కారు గుర్తుకు ఓటు వేసి గాంధీని గెలిపించాలని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో పూర్తి స్థాయి మద్దతు ఎమ్మెల్యే గాంధీకి వుండాలన్నారు. ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యేగా గాంధీని అఖండ మెజారిటీతో గెలిపించుకొని ముఖ్యమంత్రి కేసీఆర్‌కి కానుకగా ఇద్దాం అని గౌతమి నగర్ కాలనీ వాసులు ముక్త కంఠంతో పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, శ్రేయభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

శెట్టిబలిజ కులస్తుల సంక్షేమానికి కృషి చేస్తాం



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని శెట్టిబలిజ కులస్తుల సంక్షేమానికి తమ వంతు కృషి చేస్తామని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ మాజీ ఎమ్మెల్యే ,స్థానిక బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలంగౌడ్‌లు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో శెట్టిబలిజ కులస్తులను రాష్ట్ర ప్రభుత్వం బీసీ (బి)నుండి ఓసి జాబితాలో చేర్చడం అన్యాయమని తక్షణమే బీసీ(బి)లోకి చేర్చాలని శెట్టిబలిజ సంఘం రాష్ట్ర, జంట నగరాల, జంట సర్కిళ్ల శెట్టిబలిజ సభ్యులు ముక్త కంఠంతో డిమాండ్ చేశారు. ఈ మేరకు కార్తీక మాసం పురస్కరించుకొని ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని చింతల్ డివిజన్ హెచ్ఎంటీ కాలనీలో గల శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలోని హరిహర కళ్యాణమండపంలో కుత్బుల్లాపూర్ శెట్టిబలిజ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్తీకమాస ఐకమత్యపు వనభోజన కార్యక్రమానికి వారితో పాటు మాజీ డీసీసీ అధ్యక్షులు కేయం. ప్రతాప్‌లు అతిథులుగా హాజరయ్యారు. సభా ప్రాంగణంలో శెట్టిబలిజ యువకులు రక్తదానం చేశారు. ముందుగా చిన్నారు లు వేసిన నృత్యాలు చూపరులను మంత్రముగ్ధులు చేశాయి. కుత్బుల్లాపూర్ శెట్టిబలి సంఘం టీ.ఎస్. డబ్ల్యూ.ఏ. అధ్యక్షులు కండి బోయిన శ్రీనివాస్ ,ప్రధాన కార్యదర్శి పిచ్చెట్టి సత్యనారాయణ, కార్యవర్గ సభ్యుల అధ్యక్షతన కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా కెపి. వివేకానంద్ కూన శ్రీశైలంగౌడ్‌లు వేర్వేరుగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో ముఖ్యంగా కుత్బుల్లాపూర్‌లో ఉన్న శెట్టిబలిజ కులస్తుల సమస్యలను పరిష్కరిస్తూ అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ప్రతి ఒక్కరు కలిసికట్టుగా ముందుకు నడుద్దాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ శెట్టిబలిజ సంఘం గౌరవ సలహాదారులు దొంగ సింహాచలం, చిట్టూరి సూర్యనారాయణ, చిట్టూరి సుబ్రహ్మణ్యం, గుబ్బల వీరంశెట్టి, కోశాధికారి కట్టా సత్యనారాయణమూర్తి, ఉపాధ్యక్షులు వాసంశెట్టి నాగరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్లు మట్టపర్తి రామదాసు, వాసంశెట్టి విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

ఈరోజు ఉదయం 11 గంటలకు మేకల వెంకటేశం గార్డెన్, బహదూర్ పల్లి లో కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కి సన్మానం చేయడం జరుగుతుందని, ఈ సభ కార్యక్రమానికి ముదిరాజ్ కుల బంధువులు, నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, మున్సిపల్, డివిజన్-వార్డు అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు-సభ్యులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపారు.

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

మల్కాజిగిరి ప్రజలు బీఆర్ఎస్‌నే గెలిపించాలి



- బీఆర్ఎస్‌లో చేరిన మండల చిన్న యాదవ్
- మర్రి రాజశేఖర్ రెడ్డి

నవతెలంగాణ-మల్కాజిగిరి

మల్కాజిగిరి ప్రజలు బీఆర్ఎస్ పార్టీనే గెలిపించనున్నారని మల్కాజిగిరి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. మల్కాజిగిరి చౌరస్తాలో ఆదివారం బీజేపీకి చెందిన చిన్న యాదవ్, టీడీపీకి చెందిన బత్తిని నరసింహ గౌడ్‌లు వారి అనుచరులతో భారీ ఎత్తున సికింద్రాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జ్ తలసాని సాయి యాదవ్, మర్రి రాజశేఖర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మర్రి మాట్లాడుతూ మల్కాజిగిరిలో అన్ని వర్గాల ప్రజలు బీఆర్ఎస్ పార్టీని గెలిపించేందుకు చూస్తున్నారని నేర్చుకో వర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానన్నారు. పార్టీని నమ్మి పార్టీలో చేరేవారికి సముచిత స్థానాలు ఉంటాయని చెప్పారు. ఈ చేరికల కంటే ముందు మల్కాజిగిరి చౌరస్తాలో భారీ బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంబీసీ కార్పొరేషన్ చైర్మెన్ నందికంటి శ్రీధర్, పార్టీ మల్కాజిగిరి సర్కిల్ ఇన్‌చార్జ్ జితేందర్ రెడ్డి,కార్పొరేటర్ మేకల సునీత రామ యాదవ్, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, నాయకులు రాము యాదవ్, ఖలీల్, వెంకన్న, వీరేశం పాల్గొన్నారు.

నేరేడ్‌మెట్: బీఆర్ఎస్‌ను మరో మారు ఆదరించండి... మల్కాజిగిరి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని బీఆర్ఎస్ మల్కాజిగిరి



అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన నేరేడ్‌మెట్ డివిజన్ పరిధిలోని వాయుపురి రిక్రియేషన్ సెంటర్‌లో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మల్కాజిగిరి భవిష్యత్తు అభివృద్ధి గురించి మల్కాజిగిరికి చెందిన కాలనీ సంక్షేమ సంఘాల సభ్యు(ఆర్‌డబ్ల్యూఏఎస్)లతో కలిసినట్లు చెప్పారు. సీఎం కేసీఆర్ సహాయం తో మల్కాజిగిరి నియోజక వర్గాన్ని ఎంతో అభివృద్ధి చేసుకోవడం జరిగిందన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్‌ను గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మల్కాజిగిరి సర్కిల్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ కొత్తపల్లి, ఉపేందర్ రెడ్డి, హన్మంత రావు తదితరులు పాల్గొన్నారు.

మల్కాజిగిరి: కాంగ్రెస్ ,బీజేపీ ఇచ్చిన హామీలను ప్రజలు నమ్మరని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం ఆమె మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డికి మద్దతుగా దయానంద్ నగర్ గౌతమ్ నగర్ ఉత్తమ్ నగర్ తదితర ప్రాంతాలలో ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని కరపత్రాలను పంపిణీ చేశారు. రానున్న ఎన్నికలలో మల్కాజిగిరిలో మర్రి రాజశేఖర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించడానికి అన్ని వర్గాల ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వెంకటరమణ, మేకల రాము యాదవ్ ,వేణు నాయుడు, జస్వీర్ సింగ్, మల్లేష్ యాదవ్ , శ్రీనివాస చారి, బాచు తదితరులు పాల్గొన్నారు.



నేరేడ్‌మెట్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఫలాల కోసం ప్రతి ఒక్కరూ కారు గుర్తు కు ఓటు వేసి బీఆర్ ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డిని గెలిపించాలని అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి కోరారు. ఆదివారం ఆమె, అల్వాల్ డివిజన్‌లోని చింతల రెసిడెన్సి (నెస్ట్రాన్) అపార్ట్‌మెంట్ సాయి కృప అపార్ట్‌మెంట్ లలో స్థానికులను కలసి వారి మద్దతు కోరారు. కారు గుర్తుకే ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమం లో నాయకులు చింతల శ్రీనివాస్ రెడ్డి, సుధీర్, మల్లారెడ్డి, ఉదయ్ భాస్కర్, లక్ష్మయ్య, భోజిరెడ్డి, శ్రీధర్, రఘు, ప్రసాద్ పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా : కొలన్

నవతెలంగాణ-దుండిగల్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డికి మద్దతుగా నిత్యం నియోజకవర్గంలోని కాలనీలో బస్తీలలో పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఆదివారం పాదయాత్రలో భాగంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో కార్యాలయాలు ప్రారంభం చేస్తూ కార్యకర్తల్లో చైతన్యం నింపుతూ ముందుకు సాగుతున్నారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కి చెందిన 14 వ డివిజన్ లోని వెంకటరాయ నగర్ కాలనీ ఇన్‌చార్జ్ మామిళ్ళపల్లి శ్రీనివాసరావు ఏర్పాటుచేసిన కార్యాలయాన్ని నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల అభివృద్ధి కొరకు పని చేసే కాంగ్రెస్ పార్టీని మన నాయకుడు కొలను హనుమంత రెడ్డిని ఎట్టి పరిస్థితుల్లో గెలిపించుకోవాలన్నారు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని. తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు ఇందిరా 14 డివిజన్ ఇన్‌చార్జ్ మామిళ్ళపల్లి శ్రీనివాసులు, వర్మ రాజ్ , మండూరి పరమేష్ ,లక్ష్మారెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులు దామా రామారావు కొమ్మి చిరంజీవి ,సుబ్బారావు సిహెచ్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటా



● ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వివిధ కాలనీ, బస్తీలకు చెందిన సంక్షేమ సంఘం సభ్యులు ఆదివారం ఎమ్మెల్యే కె .పి.వివేకానంద్‌ని వారి నివాసం వద్ద కార్యాలయంలో కలిశారు. తమ కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పించినందుకు అలాగే అర్హులైన తమ కాలనీ బస్తి వాసులకు ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని, వివిధ శుభకార్యాలకు రావలసిందిగా ఎమ్మెల్యేకి వినతి పత్రాలు ఆహ్వాన పత్రికలు అందజేశారు.

'కామినేని'లో ప్రొస్టేట్ హెల్త్ క్యాంపెయిన్



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రొస్టేట్ క్యాన్సర్ చోటు చేసుకునే అవకాశం, ప్రమాదకరమైన పెరుగుదల, సమగ్ర ఆరోగ్య సంరక్షణ అవగాహన అవసరం, ఆవశ్యకతను జోడిస్తోంది. ఈ తీవ్రమైన ఆందోళనలను పరిష్కరించే ప్రయత్నంలో భాగంగా కామినేని హాస్పిటల్స్ పురుషులను వారి మానసిక క్షేమానికి ప్రాధాన్యత నివ్వాల్సిందిగా ప్రోత్సహించే ప్రచారాన్ని ప్రారంభించడంలో ముందుంది. ప్రొస్టేట్ క్యాన్సర్ పెరుగుదల గురించి అవగాహన కల్పిస్తోంది. అంతర్జాతీయ పురుషుల దినోత్సవం నవంబర్ 19న, మేం ప్రొస్టేట్ హెల్త్ చెకప్ ప్యాకేజీని రూ.4140కు బదులుగా కేవలం రూ.1299లకు అందిస్తున్నారు. ఈ ప్రొస్టేట్ హెల్త్ ప్యాకేజీ ప్రొస్టేట్ కేన్సర్ సంబంధిత సమస్యల గుర్తింపు మాత్రమే గాకుండా అంతకు మించి కూడా ఉపయోగకరంగా ఉంటుంది. సీనియర్ క్రియేటినిన్, పీఎస్‌ఏ, యూఎస్ జి, సియుఇతో సహా నిపుణుల సంప్రదింపులతో పాటు, ఇది యూరోఫ్లోమెట్రీ టెస్ట్, ఎత్తు, బరువు, బీపీ చెకప్ వంటి ఉద్యోగ సంబంధిత ఒత్తిడికి సంబంధించిన కీలకమైన ఆరోగ్య తనిఖీలను కూడా కలిగి ఉంటుంది. ఈ పరిమిత ఆఫర్ నవంబర్ 19 నుంచి డిసెంబర్ 31 వరకు ఎల్బీనగర్‌లోని కామినేని హాస్పిటల్స్‌లో అందుబాటులో ఉంటుంది. ఈ సందర్భంగా కామినేని హాస్పిటల్స్‌లోని సీనియర్ యూరాలజిస్ట్ డాక్టర్ వి.విష్ణు వర్ధన రెడ్డి మాట్లాడుతూ "ప్రొస్టేట్ క్యాన్సర్ పై దష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. ఈ క్యాన్సర్‌ను ముందుగానే గుర్తించి పరిష్కరించేందుకు సాధారణ స్క్రీనింగ్స్, సమగ్ర ఆరోగ్య చర్చల ప్రాముఖ్యత ఎంతగానో ఉంటుంది. భౌతిక అంశాలకు మించి, ప్రొస్టేట్ క్యాన్సర్ నిర్ధారణ మానసిక, భావోద్వేగ నష్టాన్ని గుర్తించడం చాలా కీలకం. ఈ సవాళ్లను ఎదుర్కొనేందుకు ఒక సహాయక నెట్‌వర్క్‌ను, మానసిక స్థితిస్థాపకత, బాగా సమాచారం ఉన్న విధానం చాలా అవసరం. ప్రొస్టేట్ క్యాన్సర్ సంరక్షణ సమగ్ర విధానం కోసం వనరులను కల్పిద్దాం" అని అన్నారు. ప్రొస్టేట్ క్యాన్సర్ కల్పించే శారీరక బాధను మించి, మానసిక శ్రేయస్సును తీవ్రంగా ప్రభావితం చేస్తుంది". అని కామినేని హాస్పిటల్స్‌లోని సీనియర్ యూరాలజిస్ట్ డాక్టర్ శ్రీకాంత్ మార్గ అన్నారు. "ప్రాథమిక రోగనిర్ధారణ నుంచి చికిత్స, కోలుకునే సవాళ్ల వరకు, వ్యక్తులు భయం, ఆందోళనతో సహా అనేక రకాల భావోద్వే గాలను ఎదుర్కొంటారు. వ్యాధి చుట్టూ ఉన్న అనిశ్చితులు, సంబంధాలపై ప్రభావం గణనీయమైన ఒత్తిడికి దో హదం చేస్తుంది. ప్రొస్టేట్ క్యాన్సర్‌తో వ్యవహరించే వారికి ఇది చాలా ముఖ్యమైనది. వారి మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వండి, ఆరోగ్య సంరక్షణ నిపుణుల నుంచి మద్దతు పొందండి. మనస్సు విప్పి మాట్లాడుకోవడాన్ని ప్రోత్సహించండి. ఈ సవాలుతో కూడిన ప్రయాణం లో తిరిగి ఆరోగ్యాన్ని సాధించేందుకు దోహదపడే వనరులను యాక్సెస్ చేయండి" అన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని గుర్తించండి



● ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావు కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డితో కలిసి బాలానగర్ డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలో ప్రచారంలో భాగంగా ఆదివారం దిల్ కుష్ నగర్, రాజు కాలనీ, వినాయక్ నగర్, ఫిరోజ్ గూడ తదితర ప్రాంతాలల్లో రోడ్డు షోలు, పాదయాత్రలు చేశారు. సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. మౌలిక సదుపాయాలు అందించిన ఘనత కేవలం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. రైతుబంధు, రైతుభీమా, పింఛన్లు కేసీఆర్ కిట్టు, దళిత బంధు, ఫ్లై ఓవర్లు, తాగునీరు, చెరువుల సుందరీ కరణ, రోడ్లు, డ్రైనేజీ, ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వంటివి అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకున్నారని తెలిపారు. అందుకని అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేయాలని, ఎక్కడినుంచో వచ్చి ఇక్కడ మాయమాటలు చెప్పే వారిని గమనించి అభివృద్ధికి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు.

ప్రతిపక్షాల మాయ మాటలను నమ్మొద్దు





● ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద జరిగిన చేరికల కార్యక్రమంలో బీఆర్ఎస్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్ అధ్వర్యంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ 131 డివిజన్ అధ్యక్షులు నవీన్ యాదవ్, సోషల్ మీడియా కన్వీనర్ భీమ్ రావ్ లతోపాటు దాదాపు 50 మంది యువకులు, మహిళలు ఎమ్మెల్యే కేపీ వివేకానంద సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ గడిచిన తొమ్మిదేండ్ల కాలంలో నియోజకవర్గం లోని అన్ని కాలనీలలో మౌలిక వసతులు కల్పిస్తూ అభివృద్ధి చేశామని రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తామన్నారు. యువకులు, మహిళల అభ్యున్నతి కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం దళిత బంధు, బీసీ బంధు ద్వారా స్వయం ఉపాధి అవకాశాలను కల్పించామన్నారు. ప్రజా సంక్షేమం కోసం పనిచేసే బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు మద్దతుగా నిలిచి ముచ్చటగా మూడవసారి ప్రభుత్వ ఏర్పాటు దిశగా నూతనంగా పార్టీలో చేరిన నాయకులు కార్యకర్తలు పనిచేసి నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో 3వ నెంబర్ పై ఓటర్లంతా ఓటు వేసి భారీ మెజార్టీతో హ్యాట్రిక్ విజయాన్ని అందించేలా పనిచేయాలన్నారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారు :రహీం, రాజేష్, మహేష్, మున్నా, సాయి, పద్మ, సోనీ, లలిత తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

దుండిగల్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎన్నికల ప్రచారంలో భాగంగా కొంపల్లి మున్సిపల్ చైర్మెన్ సన్న శ్రీశైలం యాదవ్ ఆధ్వర్యంలో బీజేపీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు దాదాపు 50 మంది ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో అభివృద్ధి - సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. ప్రజ సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న బీఆర్ఎస్ పార్టీని ప్రజలు గెలిపించాలని కోరారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో మూడవ నెంబర్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో హ్యాట్రిక్ విజయం అందించాలన్నారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారు వినోద్, శ్రీను, మణికంఠ, సత్తిపండు, కార్తీక్, నవీన్, హేమంత్, వంశీ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి , కొంపల్లి మున్సిపాలిటీ ఎన్నికల ఇన్‌చార్జి దూదిమెట్ల సోమేష్ యాదవ్, కౌన్సిలర్లు సన్న రవి యాదవ్, శిరీష ప్రవీణ్ రావు తదితరులు పాల్గొన్నారు.



దుండిగల్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గ నిజాంపేట్ కార్పొరేషన్ పరిధి లోని 12వ, 13వ, 15వ, 16వ డివిజన్లలోని ఇందిరమ్మ కాలనీ ఫేస్ 1, బాలాజీ నగర్, రాజీవ్ గాంధీ నగర్, రాజీవ్ గృహకల్ప లో ఆయా డివిజన్ల కార్పొరేటర్లు మేయర్ కొలన్ నీలా గోపాల్ రెడ్డి, ఆవుల పావని జగన్ యాదవ్, గాజుల సుజాత, ఆగం పాండు లతో కలిసి ఎమ్మెల్యే కేపీ వివేకానంద ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ నియోజకవర్గంలోని నిజాంపేట్ కార్పొరేషన్ ను గడిచిన తొమ్మిదిన్నరెండ్లలో కోట్లాది రూపాయల నిధులతో మౌలిక వసతులు కల్పిస్తూ ఎంతో అభివృద్ధి చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, ఎన్ఎంసీ బీఆర్ఎస్ అధ్యక్షులు ఆయా డివిజన్ అధ్యక్షులు, అనుబంధ కమిటీల సభ్యులు, సీనియర్ నాయకులు, యువ నాయకులు పాల్గొన్నారు.

జగద్గిరిగుట్ట: బీఆర్ఎస్ ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి కృషి చేస్తుందని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అభివృద్ధిలో కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే కె.పి వివేకానంద్ అన్నారు ఆదివారం చింతల్‌లోని ఎమ్మెల్యే కార్యాలయం వద్ద నిర్వహించిన చేరికల కార్యక్రమంలో గాజుల రామారం డివిజన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రషీద్ బేగ్ ఆధ్వర్యంలో గౌస్- ఈ - అజం సోషల్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు రియాజుద్దీన్ ఖాన్, ముఖ్య సలహాదారులు సమీవుద్దీన్ నూరి, రుస్తుం అలీ లతో పాటు కార్యవర్గ సభ్యులు ఆయన సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో కుల, మత, వర్గాలకతీతంగా ఎంతో అభివృద్ధి చేశామని, రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తామన్నారు. బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో... సయ్యద్ షాజద్ అహ్మద్, ముఫ్తి జహీరుద్దీన్ మొహమ్మద్, మౌలానా ఆబిద్ ఇక్బాల్, అమీరుద్దీన్ నూరి, రియాజ్ ఖాన్, హజీ అక్బర్ అలీ రజ్వి, సభ్యులు ముక్తార్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.



దుండిగల్: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే కేపీ.వివేకానందకి మద్దతుగా ఆదివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రెడ్డిస్ ఎవెన్యూ కాలనీలలో నిజాంపేట్ 7వ డివిజన్ కార్పొరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్ గడప గడపకు కాలనీ వాసులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతీ కాలనీల సంక్షేమ అభివృద్ధికి ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ఎంతగానో తోడ్పాటును అందించారని తెలియజేసారు. మరో సారి కూడా కారు గుర్తుకు ఓట్ వేసి హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆవుల జగన్ యాదవ్, సురేష్ యాదవ్, నాయకులు దశరథ్, తల్లారి సాయి కాలనీ,యువ నాయకులు ఆనంద్ రెడ్డి,రెడ్డీస్ ఎవెన్యూ అధ్యక్షుడు గురునాథ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-ఉప్పల్
సోమవారం | నవంబర్ 20, 2023 | www.navatelangana.com

ముమ్మారెడ్డి ప్రేమ కుమార్‌ను గెలిపించాలని ప్రచారం



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

బీజేపీ బలపరిచిన జనసేన పార్టీ ఉమ్మడి అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్‌ను గెలిపించాలని కేపీహెచ్‌బీ కాలనీలో ఆయన సతీమణి ముమ్మారెడ్డి విజయలక్ష్మి పాదయాత్రను నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. గాజు గ్లాసు గుర్తు మీద ఓటు వేసి అఖండ మెజార్టీతో ముమ్మారెడ్డి ప్రేమ కుమార్‌ను గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో కాళికాదేవి, లత, అమూల్య, విజయ, పద్మజ, కల్యాణి, బీజేపీ నాయకులు, జనసేన నాయకులు, వీర మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మల్లారెడ్డిని ఓడిస్తేనే మేడ్చల్‌కు విముక్తి



- మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి
- ఎమేడ్చల్‌కు డిగ్రీ కళాశాల ఏదీ?
- ఎమ్మెల్యే అభ్యర్థి వజ్రేష్ యాదవ్
- శామీర్‌పేట మాజీ సర్పంచ్ బత్తుల కిషోర్ యాదవ్ బీఆర్ఎస్‌కు రాజీనామా
- సుధీర్‌రెడ్డి, వజ్రేష్‌యాదవ్‌ల సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-శామీర్‌పేట

అవినీతి మల్లారెడ్డిని ఓడిస్తేనే మేడ్చల్‌కు విముక్తి కలుగుతుందని మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం రాత్రి శామీర్‌పేటలో సుధీర్‌రెడ్డి, కాంగ్రెస్ మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి వజ్రేష్ యాదవ్, నక్క ప్రభాకర్ గౌడ్‌ల సమక్షంలో శామీర్‌పేట మాజీ సర్పంచ్ బత్తుల కిషోర్ యాదవ్ బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి తన అనుచరులు స్థానిక ఎంపీటీసీ డప్పు సాయిబాబా, ఆనంద్‌గౌడ్ తోపాటు వెయ్యిమంది అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి సుధీర్‌రెడ్డి కండువా కప్పి ఆహ్వానించారు. చేరిన వారిలో అనిల్, మురళీ, పద్మారావు, రమేష్, నగేష్ నరేందర్, ఆంజనేయులు, విక్రమ్, ప్రభాకర్ మరో వెయ్యిమంది ఉన్నారు. అనంతరం తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ..మా తమ్ముడు యువ కిషోర్ యాదవ్ తన అనుచరులతో కలిసి మాపై నమ్మకంతో కాంగ్రెస్‌లో చేరినందుకు ధన్యవాదాలు తెలిపారు. కేసీఆర్ గజ్వేల్‌ను అభివృద్ధి చేసినట్టు మేడ్చల్‌ను ఎందుకు అభివృద్ధి చేయలేదని మల్లారెడ్డిని ప్రశ్నించారు. మేడ్చల్‌లో ఒక్క మెడికల్ కాలేజీ, డిగ్రీ కళాశాల తీసుకురాలేదని విమర్శించారు. మేడ్చల్‌ను అభివృద్ధి చేస్తానని చెప్పి ప్రజలను మల్లారెడ్డి మోసం చేశారని పేర్కొన్నారు. చెయ్యి గుర్తుకు ఓటేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే అయ్యాక ఈ ప్రాంతంలో నాలుగు ఐటీ హబ్‌లు ఏర్పాటు చేసి ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తున్నానని తెలిపారు. ఎమ్మెల్యేగా రెండుసార్లు పోటీచేసి ఓడిపోయానని, మూడోసారి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని తెలిపారు. ప్రజా సేవ చేయడానికి తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. మల్లారెడ్డి ఓటమి భయంతో కుల సంఘాలు, ఆలయాల పేరుతో మరోసారి గెలిపించాలని మీ దగ్గరకు వస్తున్నారని, మరోసారి మోసపోవద్దని సూచించారు. మల్లారెడ్డి 50వేల దొంగ ఓట్లు నమోదు చేయించారని తెలిపారు. ఒక్కరు దొంగ ఓటు వేసినా కబడ్దార్ అని హెచ్చరించారు. మాజీ సర్పంచ్ బత్తుల కిషోర్ యాదవ్ మాట్లాడుతూ.. వజ్రేష్ యాదవ్ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మల్లారెడ్డి ఎమ్మెల్యేగా గెలిచి శామీర్‌పేటను అభివృద్ధి చేయలేదన్నారు. వజ్రేష్ యాదవ్ శామీర్‌పేటను అభివృద్ధి చేస్తారనే నమ్మకంతో కాంగ్రెస్‌లో చేరానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి మహిపాల్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ ఏ బ్లాక్ అధ్యక్షుడు జి. వేణుగోపాల్ రెడ్డి, శామీర్‌పేట మండల కమిటీ అధ్యక్షుడు శంకర్ గౌడ్, ఎంసీపల్లి మండల కమిటీ నర్సింహులు యాదవ్, జిల్లా మైనార్టీసెల్ అధ్యక్షుడు ముజీబుద్దీన్, ఎంసీపల్లి మండల వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు మేకల మహేందర్ యాదవ్, వంగ లక్ష్మారెడ్డి, నేమురి విష్ణు గౌడ్, కంఠం కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకూ మేలు

- మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి వజ్రేష్ యాదవ్
- కాంగ్రెస్‌దే అధికారం
- మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



నవతెలంగాణ-కీసర

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డిలు అన్నారు. కీసర వైస్ ఎంపీపీ జలాల్‌పురం సత్తిరెడ్డి, కీసర ఉప సర్పంచ్ తటకం లక్ష్మణ్, నాగారం మున్సిపాలిటీ రాంపల్లి లో వివిధ పార్టీలకు చెందిన నాయకులు వజ్రేష్ యాదవ్, మలిపెద్ది సుధీర్‌రెడ్డిల సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ.. హస్తం గుర్తుకు ఓటేసి తనను అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఎవరూ అధైర్యపడవద్దని, కాంగ్రెస్ అధికారంలోకి రాబోతుందని తెలిపారు. వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీలను తప్పకుండా అమలు చేస్తామన్నారు. కల్యాణమస్తు పథకం కింద ఆడబిడ్డ వివాహానికి రూ.1,00,000, ఇందిరమ్మ కానుకగా తులం బంగారం అందజేస్తుందన్నారు. మహిళలందరికీ ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, స్వయం సహాయక బృందాలకు పావలా వడ్డీకే రుణాలు, పుట్టిన ప్రతి ఆడ శిశువుకు ఆర్థిక సాయంతో కూడిన బంగారు తల్లి పథకం పునరుద్ధరణ, మహిళా పారిశ్రామికవేత్తలకు నైపుణ్య శిక్షణకేంద్రాల వంటి పథకాలను అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



నవతెలంగాణ-ఘట్కేసర్

ఘట్కేసర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 1982-83 విద్యా సంవత్సరంలో పదో తరగతి బ్యాచ్ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని అన్నోజిగూడలోని వీడీఆర్ రెసిడెన్సీలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు చదువు చెప్పిన గురువులను ఘనంగా సత్కరించారు. అనంతరం పూర్వ విద్యార్థుల గురువులు మాట్లాడుతూ.. జీవితంలో చెరగని ముద్ర వేసేది పదో తరగతి వరకు చదువుకున్న దోస్తులు, వారి జ్ఞాపకాలేనని పేర్కొన్నారు. స్నేహితులు ఎవరైనా ఆపదలో ఉండే ఆదుకోవాలని, ఆ దిశగా సమ్మేళనాలు దోహదపడాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సభాధ్యక్షుడు కడుపోల్ల ఈశ్వర్, ఆర్గనైజర్లు రామకృష్ణ గౌడ్ బద్ధం వెంకట్రెడ్డి, వి.నాదం గౌడ్, నారాయణ, పోలగోని కుమార్, అలివేణి, జయ మేరి తదితరులున్నారు.

అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీని గెలిపించండి



- జవహర్ నగర్ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్

నవతెలంగాణ-జవహర్‌నగర్

అభివృద్ధి కోసం కాంగ్రెస్‌ను గెలిపించాలని జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ అన్నారు. ఆదివారం కాంగ్రెస్ నాయకులు శ్రవణ్ ఆధ్వర్యంలో 3వ డివిజన్‌లో కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీల ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించారు. అనంతరం శ్రవణ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలతో అన్ని వర్గాలకు సమాన న్యాయం జరుగుతుందన్నారు. మేడ్చల్ గడ్డపై కాంగ్రెస్ జెండాను ఎగురవేసి అధిష్టానానికి బహుమతిగా ఇస్తామన్నారు. ఆరు గ్యారెంటీలపై ప్రజల నుంచి అద్భుత వస్తున్నదని తెలిపారు. బీఆర్ఎస్ మోసాలను ప్రజలు గ్రహించాలని కోరారు. ఈసారి కాంగ్రెస్‌కు ఓటు వేసి కేసీఆర్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలన్నారు. వజ్రేష్‌యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్ర గుడ్ల వెంకటేష్, నగేష్, తదితరులున్నారు.

కాంగ్రెస్ గెలిస్తేనే మేడ్చల్ ప్రజలందరికీ మేలు



- సీనియర్ నాయకుడు కంఠం కృష్ణారెడ్డి

నవతెలంగాణ-శామీర్‌పేట

కాంగ్రెస్ గెలిస్తేనే మేడ్చల్ ప్రజలందరికీ మేలు జరుగుతుందని, మేడ్చల్‌కు పట్టిన శని మల్లారెడ్డి పీడ విరగడ అవుతుందని సీనియర్ నాయకుడు కంఠం కృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని అలియాబాద్ గ్రామంలో కాంగ్రెస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం గడపగడపకూ కాంగ్రెస్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి హస్తం గుర్తుమీద ఓటేసి మేడ్చల్ కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్‌ను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు యాదగిరి, మాజీ ఉపసర్పంచ్ కంఠం కృష్ణారెడ్డి, గాదె వెంకటేష్, మెడి మల్లేష్ పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని అన్ని రాజకీయ పార్టీలు మ్యానిఫెస్టోల్లో పెట్టాలి

- శామీర్‌పేట పంచాయతీ కారోబార్ రాంరెడ్డి



నవతెలంగాణ-శామీర్‌పేట

వచ్చే ఎన్నికల్లో ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా పంచాయతీ సిబ్బందిని, పారిశుధ్య కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వారి సమస్యలు పరిష్కరిస్తామని అన్ని రాజకీయ పార్టీలు తమ తమ మ్యానిఫెస్టోలో చేర్చాలని శామీర్‌పేట గ్రామపంచాయతీ బిల్ కలెక్టర్ రాం రెడ్డి అన్నారు. 30 ఏండ్లుగా కారోబార్‌గా విధులు నిర్వహిస్తున్నానని చాలీ చాలని వేతనంతో కుటుంబాన్ని పోషిస్తున్నానని పేర్కొన్నారు. పిల్లలకు ఉన్నత విద్యాకు డబ్బులు లేక అవకాశాలు కోల్పోయారని, ఏవైనా ఆరోగ్య సమస్యలు ఎదురైతే వైద్యం కోసం అప్పులు చేయాల్సిన పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. రోజూ రిపోర్టుల అప్లోడ్‌తో పనిభారం ఎక్కువైందన్నారు. తమను గవర్నమెంట్ ఉద్యోగులుగా గుర్తించి, (ఎస్టీవోద్వారా) పే స్కేల్, ఈఎస్ఐ కార్డు, తమ పిల్లల చదువుకు రాయితీలు ఇవ్వాలని కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-ఉప్పల్
సోమవారం | నవంబర్ 20, 2023 | www.navatelangana.com

బండి రమేష్‌ను గెలిపించాలని జోరుగా ప్రచారం



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

కూకట్‌పల్లి కాంగ్రెస్ అభ్యర్థి బండి రమేష్‌ను మెజార్టీతో గెలిపించాలని శనివారం సాయంత్రం కేపీ హెచ్‌బీ జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను బండి రమేష్ ప్రజలకు వివరిస్తూ కరపత్రాలని పంపిణీ చేశారు. పాదయాత్రతో పాటు ఓపెన్ టాప్ జీప్‌లో ర్యాలీగా ఫోరం మాల్ 6 వ ఫేజ్ భగత్ సింగ్ నగర్ ఫేజ్ టూ సాయి నగర్ మీదుగా సాగింది. ప్రచారంలో భాగంగా కూకట్‌పల్లి నియోజకవర్గం కోఆర్డినేటర్ సత్యం శ్రీరంగం సీనియర్ నాయకులు వెంకటేశ్వరరావు పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దేశ నిర్మాణంలో టెక్నాలజీ పాత్ర కీలకం



- సైన్స్‌తోనే విప్లవాత్మక మార్పులు
- యువత కలలు సాకారం చేసుకోవాలి
- వృత్తివిద్యా కోర్సును పూర్తి చేసుకున్న గ్రాడ్యుయేట్స్
- బిట్స్ ఫిలానీలో ఇంటిగ్రేటెడ్ లెర్నింగ్ ప్రోగ్రామ్స్ స్నాతకోత్సవం
- సైయంట్ వ్యవస్థాపక ఛైర్మెన్, బోర్డు సభ్యుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత బీవీఆర్ మోహన్‌రెడ్డి

నవతెలంగాణ-జవహర్‌నగర్

దేశ నిర్మాణంలో టెక్నాలజీ పాత్ర కీలకమని, మారుతున్న కాలనీకి అనుగుణంగా ప్రపంచంలో రోజురోజుకు విప్లవాత్మక మార్పులు సంభవిస్తున్నాయని, సైన్స్, టెక్నాజీతోనే అత్యంత వేగంగా ప్రజా అవసరాలను తీర్చవచ్చని సైయంట్ వ్యవస్థాపక ఛైర్మెన్ డాక్టర్ బీవీఆర్ మోహన్‌రెడ్డి అన్నారు. ఆదివారం బిట్స్ ఫిలానీ క్యాంపస్‌లో ఇంటిగ్రేటెడ్ లెర్నింగ్ ప్రోగ్రామ్స్ విభాగం స్నాతకోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీవీఆర్ మోహన్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ.. ప్రపంచమంతా టెక్నాలజీ వైపు చూస్తుందన్నారు. చంద్రుడిపై వ్యోమగామిని పంపించి అక్కడి వాతావరణం తెలుసుకోవడం సైన్స్ టెక్నాలజీతోనే సాకారమైందన్నారు. మనషులతో సాధ్యం కానిది రోబోలు పని చేయడం అత్యద్భుతమని తెలిపారు. పొల్యూషను తగ్గించేందుకు ఎలక్ట్రిక్ బైక్స్‌ను తయారు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. యువతతోనే దేశ నిర్మాణం ముడిపడి ఉందని తెలిపారు. ఆధునిక కాలానికి అనుగుణంగా సైన్స్‌ను ప్రజలకు మరింత అందుబాటులోకి తేవడం సంతోషకరమని పేర్కొన్నారు. బిట్స్ ఫిలానీ ఛాన్సలర్ డాక్టర్ మంగళం బిర్లా మాట్లాడుతూ.. ఇంటిగ్రేటెడ్ కోర్సు దేశంలో ఎక్కడా లేదని, మొట్టమొదటిగా బిట్స్ ఫిలానీలో ప్రారంభించి ఎంతో మందికి ఆదర్శంగా నిలిచిందన్నారు. యువత తమ కలలను సాధ్యం చేసుకోవాలని సూచించారు. 7514 మంది వర్కింగ్ ప్రొఫెషనల్స్, 16మంది డిగ్రీ ప్రోగ్రామ్స్‌లో, 5181ఎంటెక్, 1641 ఎంబీఏ, 610 బీటెక్, 70 ఎంఎస్సీలలో గ్రాడ్యుయేట్ పట్టాలు అందుకున్నారు. వివిధ రంగాల్లో ప్రత్యేక ప్రతిభ కనబర్చిన 26 మందికి బంగారు పతకాలు అందజేశారు. స్నాతకోత్సవంలో 900మంది వర్కింగ్ ప్రొఫెషన్‌లో మోటావర్స్ టెక్నాలజీ ప్రముఖ్యతను వివరించారు.

కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేస్తుంది



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేసి మాటను నిలబెట్టుకుంటుందని కూకట్‌పల్లి ఎమ్మెల్యే అభ్యర్థి బండి రమేష్ అన్నారు. ఆదివారం సేవాలాల్ నగర్, కైతలాపూర్ 15త్ ఫేజ్‌లలో ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బండి రమేష్ సతీమణి లకుమాదేవి బాలాజీ నగర్‌లోని హనుమాన్ టెంపుల్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించి ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. హస్తం గుర్తుకు ఓటు వేసి బండి రమేష్‌ను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎక్కడ చూసినా కాంగ్రెస్ పాలనలో జరిగిన అభివృద్ధి మాత్రమే కన్పిస్తోందన్నారు. ప్రజా సేవ చేసేందుకే బండి రమేష్ పోటీ చేస్తున్నారని చెప్పారు. బీఆర్ఎస్ గోరంత చేసి కొండంత ప్రచారం చేసుకుంటుందన్నారు. అనంతరం కూకట్‌పల్లి నియోజకవర్గ కోఆర్డినేటర్ సత్యం శ్రీరంగం ఆధ్వర్యంలో బండి రమేష్ సమక్షంలో బీఆర్ఎస్ నుంచి 20 మంది కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో గొట్టుముక్కుల వెంకటేశ్వరరావు, డివిజన్ ప్రెసిడెంట్ కృష్ణ రాజ్‌పుత్, జహంగీర్, మహిళా ప్రెసిడెంట్ మారుతీలక్ష్మి, మనీ, ప్రవీణ్ పాల్గొన్నారు.

ఏ పార్టీనో చెప్పండి.. అప్పుడు తనిఖీలు చేస్తాం

- మీడియాకు ఎన్నికల విధుల్లో ఉన్న అధికారుల వింత సమాధానం
- మేడ్చల్ అసెంబ్లీ ఎన్నికల అధికారుల తీరుపై ముడిపడిన కాంగ్రెస్ నేతలు



నవతెలంగాణ-బోడుప్పల్

నిష్పక్షపాతంగా ఎన్నికల విధులను నిర్వహించాల్సిన అధికారులు అధికార పార్టీ నేతలకు అనుకూలంగా పనిచేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఎన్నికలలో నిబంధనలు ఉల్లంఘిస్తున్న పలు పార్టీలపై చర్యలు తీసుకోవాలని సమాచారం ఇస్తున్న విషయాలను గోప్యంగా ఉండాల్సి ఉండగా ఫిర్యాదు చేసిన వారి వివరాలను ప్రత్యర్థి పార్టీల వారికి చేరవేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. ఇటీవల బోడుప్పల్, పీర్జాదీగూడ నగర పాలక సంస్థలతో పాటు ఘట్‌కేసర్, పోచారం తదితర ప్రాంతాల్లో బహిరంగంగా మద్యం పార్టీల ఏర్పాటు, డబ్బు పంపిణీ లాంటి ఘటనలపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులే ఒక పార్టీకి మద్దతుగా నిలుస్తున్నారని తెలుస్తోంది.

మీడియా ప్రతినిధులపై కస్సు బుస్సు..

బహిరంగ ప్రదేశాలలో మద్యం పార్టీల ఏర్పాట్లు, ఎన్నికల నిబంధనల ఉల్లంఘన లాంటి అంశాలను సదరు అధికారుల దృష్టికి తీసుకువెళ్లే మీడియా ప్రతినిధులకు రక్షణ లేకుండా పోతోంది. ఫలానా రిపోర్టర్ మీ మీద ఫిర్యాదు చేశాడని వారికి చెప్పుతుండడంతో మీడియా ప్రతినిధులు సైతం భయాందోళనకు గరువుతున్నారు.

అధికారులపై చర్యలు తీసుకోవాలి : మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి

మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఎన్నికలు సజావుగా సాగేందుకు కృషి చేయాల్సిన అధికారులు ఒక పార్టీకి మద్దతుగా నిలుస్తున్నారని మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి అన్నారు. ఆదివారం పీర్జాదీగూడలోని ఏవీ ఇన్ఫో ప్రైడ్‌లో ఒక ఫ్లాట్‌లో భారీ ఎత్తున నగదు డంపు చేశారని కాంగ్రెస్ నేతలు ఫిర్యాదు చేయగా స్థానికంగా విధులు నిర్వహిస్తున్న ఫ్లైయింగ్ స్క్వాడ్ రాధిక ఏదో వచ్చామా లేదా అనే రీతిలో తనిఖీలు చేసి ఎలాంటి సమాచారం ఇవ్వలేదని కాంగ్రెస్ పార్టీ జిల్లా లీగల్ సెల్ చైర్మెన్ వంగేటి ప్రభాకర్‌రెడ్డి, పీర్జాదీగూడ ప్రధాన కార్యదర్శి పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, మజార్, కవిడే కుమార్, బద్రూ శ్రీలత నాయక్, మీసాల నాయక్, ముదిగొండ రమేష్, పంగా రాజులతో పాటు వందలాది మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్నికలలో బీఆర్ఎస్ నేతలు అక్రమ పద్ధతుల్లో ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తున్నారని అన్నారు. బహిరంగంగా మద్యం తాగించడం, డబ్బుల పంపిణీ లాంటి కార్యక్రమాలను నిర్వహిస్తుంటే చర్యలు తీసుకోవాల్సిన అధికారులే ఒక పార్టీకి మద్దతుగా ఉంటూ చర్యలు తీసుకోవడం లేదని వాపోయారు. దీనిపై రాష్ట్ర ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.



పరస్పరం ఆందోళనలు..

ఏవీ ఇన్ఫోలోని ఒక అపార్ట్మెంట్‌లో బీఆర్ఎస్‌కు చెందిన నగదు నిల్వ చేశారని కాంగ్రెస్ నేతలు అధికారులకు ఫిర్యాదు చేయగా తనిఖీలు చేయడం లేదని సంఘటన స్థలానికి మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, కాంగ్రెస్ నేతలు అక్కడికి చేరుకుని అధికారులను అడుగుతుండగా అదే స్థలానికి మేయర్ జక్కావెంకట్‌రెడ్డి, తన అనుచరులు రావడంతో వివాదానికి దారితీసింది. ఇరు పార్టీలకు నేతల మధ్య తోపులాట జరగడంతో పోలీసులు ఇరు వర్గాలను సముదాయించే ప్రయత్నం చేశారు.

ఆధునికత సాంకేతికతతో గ్లామ్ ఈస్తటిక్స్

- నగరంలో మొదటి క్లీనిక్ ప్రారంభం



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఆధునిక సాంకేతికత, వినూత్న చికిత్సలతో అందాల ప్రమాణాలను పునర్నిర్వచించే గ్లామ్ ఈస్తటిక్స్ క్లినిక్ జూబ్లీహిల్స్ రోడ్డు నెంబర్ 36, నక్షత్ర కాంప్లెక్స్‌లో అదివారం ప్రారంభమైంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి నటి, బిగ్‌బాస్ ఫేమ్ హిమజ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించగా, ఫరెవర్ స్టార్ మిసెస్ ఇండియా తెలంగాణ-2023 వెంగళ నిఖిల, షీ టీమ్స్ ట్రైనర్ లక్ష్మీ పాల్గొన్నారు. గ్లామ్ ఈస్తటిక్స్ క్లినిక్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సత్య శ్రీ, క్లినికల్ డైరెక్టర్ డాక్టర్ పవన్ కుమార్ నేతత్వంలో హైదరాబాద్‌కు ఆధునిక సాంకేతికత, వినూత్న చికిత్సలను తీసుకురావడం ద్వారా అందం ప్రమాణాలను పునర్నిర్వచించటానికి కట్టుబడి ఉంది. ఈ క్లినిక్ అత్యాధునిక సౌందర్య విధానాలను అందిస్తుంది. ఇంజెక్ట్ చేయగల ఫిల్లర్లు, ఫేస్ లిఫ్టింగ్ విధానాలపై దృష్టి సారిస్తుంది. యవ్వనాన్ని, ప్రకాశాన్ని పునరుద్ధరిస్తాయి. క్లినిక్ నైపుణ్యం, అనుభవజ్ఞులైన అభ్యాసకుల బృందం ప్రతి క్లయింట్ వ్యక్తిగతీకరించిన సంరక్షణను పొందుతుంది. వారికి కావాల్సిన సౌందర్య లక్ష్యాలను సాధిస్తుందని నిర్ధారిస్తుంది. వారు సౌందర్య ప్రక్రియల రంగంలో తాజా పురోగతులను ఉపయోగించారు. వారిని ఈ ప్రాంతంలో మార్గదర్శకులుగా చేస్తారు. ఫ్లాగ్‌షిప్ ఆఫర్‌లతో పాటు, క్లినిక్ ఇంట్రావీనస్ వెల్‌నెస్ డ్రిప్‌ల పరిచయంతో అందం, ఆరోగ్యానికి ప్రత్యేకమైన, సంపూర్ణమైన విధానాన్ని తీసుకువస్తుంది.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
HMDA
సోమవారం | నవంబర్ 20, 2023 | www.navatelangana.com

కారులో 97.30 లక్షలు పట్టివేత



నవతెలంగాణ-బంజారా హిల్స్

డివిజన్ పరిధిలో వెస్ట్‌జోన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పంజాగుట్ట గ్రీన్‌ల్యాండ్ వద్ద పోలీసులు నగదు పట్టుకున్నారు. ఆదివారం వెస్ట్‌జోన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పంజాగుట్టలో పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఆ సమయంలో ఎపీ 28 సీఎ1169 ఇనోవా కారులో డ్రైవ ర్ అనిల్ గౌడ్, మరో డ్రైవర్ ఆపుర్ల రవి ఇద్దరు రియల్ ఎస్టేట్ సంస్థల యజ మాను లైన రాజు, హనుమకొండ జిల్లాకు చెందిన సంస్థ యజమాని తిరుమలరెడ్డికి ఈ నగదు తీసుకెళ్తున్నామని విచారణలో పోలీసులకు తెలిపారు.నార్త్ టాస్క్ ఫోర్స్ పోలీసులు ఆదివారం వాహనాల అమీర్పేట్ గ్రీన్ లండ్స్ వద్ద తనిఖీలు నిర్వహించారు. ఇన్నోవా కారులో తరలిస్తున్న రూ.97.30 లక్షల నగదును పట్టుకొని సీజ్ చేసినట్లు ఐపీఎస్ అధికారి నికిత పంత్,ఏసీపీలు భాస్కర్ రెడ్డి,మోహన్ కుమార్, సీఐ దుర్గా ప్రసాద్లు ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకుని,ఇన్నోవాను సీజ్ చేశామని వారు తెలిపారు.

గెలుపు వారి చేతిలోనే..!

(మొదటి పేజీ తరువాయి)



ఎత్తుకు పైఎత్తులు వేస్తూ...

నియోజకవర్గ స్థాయి నుంచి డివిజన్, మండల స్థాయి వరకు ప్రతీ పార్టీలో పదుల సంఖ్యలో ముఖ్య నాయకులు ఉంటారు. వీరే పార్టీ అభ్యర్థులకు ప్రధాన అనుచరులుగా మెలుగుతారు. నగరంలోని వివిధ బస్తీలు, కాలనీల్లో ఉండే పార్టీ నాయకులను, కార్యకర్తలను ఏకం చేయాలన్నా, ప్రజలను తమ వైపు తిప్పుకోవడంలో ద్వితీయ శ్రేణి నాయకులు కీలక పాత్ర పోషిస్తున్నారు. ఎన్నికల సమయంలో అన్ని పార్టీల్లో వారే కీలకం. ముఖ్యంగా ఎన్నికల ప్రచార వ్యూహాన్ని రచించడం.. డివిజన్ పరిధిలోని కాలనీలు, బస్తీల్లో ప్రత్యర్థి పార్టీల నాయకుల ఎత్తులకు పైఎత్తులు వేస్తున్నారు. బరిలో ఉండే తమ పార్టీ అభ్యర్థులకు ఎప్పటికప్పుడు ప్రత్యర్థి పార్టీ నాయకుల సమాచారాలను చేరవేస్తూ.. ప్రతిక్షణం అప్రమత్తంగా ఉంటూ పార్టీ బలోపేతానికి కార్యాచరణ రూపొందిస్తున్నారు.

ప్రత్యర్థులపై నిఘా..!

ప్రత్యర్థి పార్టీ నాయకుల కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ.. వారి వ్యూహ్యాలకు ప్రతి వ్యూహ్యాలను రచిస్తూ.. తమ పార్టీ జెండాను ఎగురవేసే దిశగా సెకండ్ క్యాడర్ నేతలు పావులు కదుపుతు ంటారు. పార్టీ బలాన్ని పెంచడంతో పాటుగా ఎదుటి పార్టీలో అసృంతప్తి, అలకబూనిన నేతలను గుర్తించి తమ వైపు తిప్పుకునేందుకు ప్రయత్నిస్తు న్నారు. అంతేగాక ఓటర్లను ఆకట్టుకునేలా మాట్లాడ టం, ప్రచారాలను నిర్వహించడం, పోలింగ్ రోజు ఓటు వేయించి ఎన్నికల్లో ఆధిపత్యం కొనసాగించే ందుకు రెండో శ్రేణి నాయకులు శ్రమిస్తున్నారు.



బంపర్ ఆఫర్లు..

ఎన్నికల బరిలో నిలబడే అభ్యర్థుల గెలుపోట ముల్లో ద్వితీయ శ్రేణి నేతలదే ముఖ్య పాత్ర. ఎన్నికల నేపథ్యంలో ప్రతిచోట నాయకులు పార్టీలు మారడం, కొత్త వారు చేర్చడంలో అభ్యర్థుల ప్రధాన అనుచరులు కీలక పాత్ర పోషిస్తుంటారు. ఎన్నికల్లో గెలుపోటములు ప్రధానంగా రెండవ శ్రేణి నేతలపై ఆధారపడి ఉంటుంది. దీంతో ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రధాన పార్టీల అభ్యర్థులు ద్వితీయ శ్రేణి నాయకులకు బంపరాఫర్లు ప్రకటిస్తున్నారు. కొన్ని నియోజకవర్గాల్లో అభ్యర్థుల గెలుపోటముల్లో వీరే కీలకం కావడంతో ఇతర పార్టీల్లోని ముఖ్య నేతలను తమ పార్టీలోకి ఆహ్వానిస్తున్నారు. తమ పార్టీలో చేరేవారికి బంపరాఫర్ ప్రకటిస్తున్నారు. అప్పటికప్పు డు డబ్బు, కార్లు వంటివి ఆఫర్ చేస్తున్నారు. ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలన్న కసితో ఒక పార్టీ నేతలను మరోక పార్టీ వారు.. ఇంకో పార్టీలోని నేతలను మరో పార్టీ వారు జాయిన్ చేసుకుంటున్నా రు. ఈ తరహా చేరికలు గ్రేటర్‌లోని పలు నియోజక వర్గాల్లో చాలావరకు చోటుచేసుకున్నాయి. కీలక సమయంలో ద్వితీయ శ్రేణి నేతల తీరుతో ఆయా పార్టీల అభ్యర్థులు ఆందోళనకు గురవుతున్నారు. ఎక్కడ తమ నుంచి చేజారి పోతారమోనని టెన్షన్ పడుతున్నారు. ఓట్లు రాబట్టడంలో వీరి పాత్ర కీలకం కావడంతో ఇతర పార్టీల్లోకి వెళ్లకుండా జాగ్రత్ర పడుతున్నారు. ప్రత్యర్థులకు దీటుగా సొంత పార్టీ నేతలు సెకండ్ క్యాడర్ నేతలకు బంపర్ ఆఫర్లు ఇస్తుండడం విశేషం.

కేఎల్ఆర్ విజయం కోసం కృషి చేస్తాం



నవతెలంగాణ-బడంగ్‌పేట్

ఎన్నికల ప్రచార నూతన కమిటీని ఆదివారం మహేశ్వరం నియోజకర్గంలో ఎన్నికున్నారు. ఎన్నికల ప్రచార కమిటీ కన్వీనర్‌గా పారిజాత నర్సింహారెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కన్వీనర్‌గా టిపిసీసీ ప్రధాన కార్యదర్శి, బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డిని నియమించారు.మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బీఫాం ఆశించిన పారి జాతకు రాష్ట్ర పార్టీ బుజ్జగించి పార్టీ పదవిని అప్పగించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారని, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కె.ఎల్.అర్.విజయం కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు.ఆదివారం గాంధీ భవన్ లో జరిగిన రాష్ట్ర ఎన్నికల ప్రచార కమిటీ సమావేశంలో పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఎల్బీనగర్ -మహేశ్వరం- చార్మినార్
సోమవారం | నవంబర్ 20, 2023 | www.navatelangana.com

అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలు అమలు



తమలపాకుల హర్షలత

నవతెలంగాణ - చైతన్యపురి

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వందరోజుల్లో వాగ్దానం చేసిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేసి తీరుతామని ఆర్కేపురం డివిజన్ సీనియర్ మహిళా కాంగ్రెస్ నాయకురాలు తమలపాకుల హర్షలత అన్నారు. మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కిచ్చేన్నగారి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆదివారం ఆర్కేపురంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సోనియా గాంధీ మాట ఇచ్చిందంటే అమలు చేసి తీరుతుందని ధీమా వ్యక్తం చేశారు. కర్ణాటకలో ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే చేసి చూపించామని అన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఒక అవకాశం ఇవ్వాలని, కేఎల్ఆర్ కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ ప్రచారంలో శకుంతల, శిరీష చౌదరి, నిర్మల రెడ్డి, నీలిమ, ఉషారాణి, బాలమణి, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీకి ఓటేస్తే.. బీఆర్ఎస్‌కు వేసినట్టే..

- మళ్ళీ రౌడీయిజం, కబ్జాలు మొదలు
- - కాంగ్రెస్ అభ్యర్థి మధుయాష్కీ గౌడ్



నవతెలంగాణ - వనస్థలిపురం

బీజేపీ పార్టీకి ఓటేస్తే..బీఆర్ఎస్‌కు వేసినట్లే అని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మధుయాష్కీ గౌడ్ అన్నారు. బీఎన్‌రెడ్డి నగర్‌లో పలు కాలనీల అసోసియేషన్ సభ్యులతో, డివిజన్ ప్రెసిడెంట్ మకుటం సదాశివ ఆధ్వర్యంలో హరిహరపురం కాలనీ రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్, చైతన్య నగర్, టీచర్స్ కాలనీ వాసులు ఆదివారం సమావేశాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మధుయాష్కీ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీలు కలిసి కుమ్మక్కు అయ్యాయని, ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీల్చాలని కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. బీజేపీకి ఓటేస్తే అది బీఆర్ఎస్‌కి వేసినట్లే అన్నారు. అదే జరిగితే ఎల్బీనగర్ మళ్ళీ రౌడీయిజం, కబ్జాదారుల చేతుల్లోకి వెళ్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లి బాగోగులు చూసుకునే కొడుకు లాగా..నేను పుట్టిన గడ్డ ఎల్బీనగర్‌ను కాపాడుకోవాల్సిన బాధ్యత నాపై ఉందన్నారు. అనంతరం యోగేశ్వర్ రెడ్డి, స్వర్ణ మాధవి, సంజీవరెడ్డి, జలంధర్ రెడ్డి, చిన్నయ్య, వినోద్, యాదయ్య, కాలనీ ప్రెసిడెంట్, మాజీ ప్రెసిడెంట్‌లు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.

మధుయాష్కీ గౌడ్‌కు ఉద్యమ కారుల మద్దతు..

నవతెలంగాణ - ఎల్బీనగర్ / వనస్థలిపురం



ఎల్బీనగర్ కాంగ్రెస్ అభ్యర్థి మధుయాష్కీ గౌడ్‌ను ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులు కలిసి, తమ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల జేఏసీ చైర్మన్ రామగిరి ప్రకాష్ మాట్లాడుతూ తెలంగాణలోని అన్ని నియోజకవర్గాలలో ఉద్యమకారులు తమ తమ పరిధుల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేస్తారని చెప్పారు. నిరసనగలాలను అణచివేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ నియంతృత్వ, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మొదటి నుంచి ప్రజల ఆకాంక్షల పునాదిగా తెలంగాణ ఉద్యమకారులు పోరాడుతూనే ఉన్నారని వివరించారు. తొలి, మలిదశ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ గొల్లపల్లి నాగరాజు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులను గుర్తిస్తాం అన్న రాహుల్ గాంధీ హామీతో సహా ప్రతి ఉద్యమకారుడికి 250 గజాల నివాస స్థలాన్ని ఇస్తామని ప్రకటించడం ఉద్యమకారుల గౌరవాన్ని ఇనుమడింపజేసిందని అన్నారు. గెలిచిన తర్వాత కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నిలుపుకోవాలని కోరారు. తెలంగాణ రైల్వే జేఏసీ చైర్మన్ డాక్టర్ ముత్తయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కృషి చేసిన ఉద్యమకారుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉండాలని, తెలంగాణ ఉద్యమకారులందరికీ హెల్త్ కార్డులు, నెలకు 25 వేల రూపాయల గౌరవ భృతి, గుర్తింపు కార్డులను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తొలి, మలిదశ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కోఆర్డినేటర్ గుర్జని వెంకటేశం గౌడ్, అంతటి ధనుంజయ గౌడ్, టీజేఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె వినయ్ కుమార్, క్రొత్త రవి, శ్రీనివాస్ గౌడ్, తదితర ఉద్యమకారులు పాల్గొన్నారు.

నాగోల్ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీలో చేరిన పలువురు..

నవతెలంగాణ - ఎల్బీనగర్/ నాగోల్

బ్లైండ్స్ కాలనీలో జైపూరి కాలనీ యువజన సంక్షేమ సంఘం పాలకవర్గం, కాలనీ వాసులు ఆదివారం టీపీసీసీ ప్రచార కమిటీ కో కన్వీనర్ వజీర్ ప్రకాష్ గౌడ్ ప్రోత్సాహంతో ఎల్బీనగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మధుయాష్కీ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి సుధీర్ రెడ్డి, నాగోల్ డివిజన్ అధ్యక్షులు మంజులా రెడ్డి, చిరంజీవి, భవాని, రాంబాబు, వజీర్ నవీన్,



సీపీఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


కేసీఆర్‌ను ఓడించడమే కాంగ్రెస్ లక్ష్యం..



నవతెలంగాణ- సంతోష్ నగర్

సీఎం కేసీఆర్‌ను ఓడించడమే కాంగ్రెస్ లక్ష్యం అని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మధుయాష్కీ గౌడ్ అన్నారు. చంపాపేట్ డివిజన్ అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి, మిద్దెల జితేందర్, డివిజన్ ఇంచార్జి రాజశేఖర్ రెడ్డి, ప్రవీణ్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం మధుయాష్కీ గౌడ్‌కు మద్దతుగా బైరమల్గూడలో గడప గడపకూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మధుయాష్కీ గౌడ్ మాట్లాడుతూ టిఎస్‌పిఎస్‌-ఎస్ గ్రూప్ వన్ లీకేజీ కావడం, ఎలాంటి ఉద్యోగాలు భర్తీ చేయలేకపోవడం కేసీఆర్ పరిపాలనలో ప్రపంచ చరిత్రలోనే ఆదర్శంగా నిలిచిందని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ప్రజలందరూ ఏకమై కేసీఆర్ ప్రభుత్వాన్ని ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో కాంగ్రెస్ పార్టీని ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ ప్రచారంలో మహిళా అధ్యక్షురాలు సుజాత, అనసూయ గౌడ్, వరలక్ష్మి, సరిత, భాగ్య, బరతమ్మ గోపాల్ ముదిరాజ్, బద్రి, తొకటి కిరణ్, శివ, నారాయణ, రాము యాదవ్, శివ, శ్రీకాంత్ గౌడ్, లక్ష్మణ్ యాదవ్, హనుమంత్ రెడ్డి, జంగయ్య గౌడ్, దిలీప్ రెడ్డి, గడ్డం వెంకటేష్, నవీన్ రాజ్ అభిమానులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను గెలిపిస్తేనే.. సంక్షేమ పథకాలు



మాజీ సర్పంచ్ కందాడ లక్ష్మారెడ్డి

నవతెలంగాణ - తుర్కయంజాల్

తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తేనే..పేదలకు సంక్షేమ పథకాలు అమలు అవుతాయని రగన్నగూడ మాజీ సర్పంచ్ కందాడ లక్ష్మారెడ్డి అన్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ రగన్నగూడ పరిధిలోని ఎన్ఎస్ఆర్ నగర్ కాలనీలో ఆదివారం ఇబ్రహీంపట్నం బీఆర్ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డిని గెలిపించాలని విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచిరెడ్డిని గెలిపిస్తే నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడుస్తుందని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు వేస్తే అరచకానికి వేసినట్లేనని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రచారంలో మాజీ సర్పంచ్ మేతరి అంజయ్య, బీఆర్ఎస్ నాయకులు చెవుల శ్రీశైలం, చెవుల వంశీ, ధనుంజయ్ గౌడ్, సురేందర్, వెంకటేష్, చెక్క పవన్, చెవుల కిట్టు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - అబ్దుల్లాపూర్ మెట్

పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీ మైత్రికుటీర్‌లో బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్స్, మాజీ కౌన్సిలర్స్, నాయకులు కార్యకర్తలతో కలిసి ఆదివారం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దండెం రామిరెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా దండెం రాంరెడ్డి మాట్లాడుతూ సంక్షేమ అభివృద్ధి ప్రదాత మంచి రెడ్డి కిషన్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఎల్బీనగర్ -మహేశ్వరం- చార్మినార్
సోమవారం | నవంబర్ 20, 2023 | www.navatelangana.com

ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తున్న కేసీఆర్ : అందెల



నవతెలంగాణ- బడంగ్‌పేట్

సీఎం కేసీఆర్ ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ..ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తున్నారని మహేశ్వరం బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ మండి పడ్డారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట కార్పొరేషన్ మామిడిపల్లి గ్రామంలో ఆదివారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో అందెల శ్రీరాములు యాదవ్ మాట్లాడారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఈ ఎన్నికల్లో సీఎం కేసీఆర్ నియంత పాలనకు చరమగీతం పాడాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ ప్రచారంలో జాతీయ నాయకులు బస్వ పాపయ్య గౌడ్, రంగారెడ్డి జిల్లా జీఎస్ మిద్దె సుదర్శన్ రెడ్డి, వేణుగౌడ్, రంగనాథ్ సహా బీజేపీ, బీజేవైఎం, అన్ని మోర్చాల నాయకులు, కార్యకర్తలు అభిమానులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మూడో సారి సుధీర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేస్తారు

- **రామ్మోహన్ గౌడ్**



నవతెలంగాణ - హయత్ నగర్

ఎల్బీనగర్ నియోజకవర్గంలో మూడో సారి ఎమ్మెల్యేగా దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేస్తారని బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. హయత్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సామ తిరుమల రెడ్డి, హయత్ నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చెన్నగౌని శ్రీధర్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం హయత్ నగర్ డివిజన్ పరిధిలోని బంజారా కాలనీ, రంగనాయకుల గుట్ట, సుధీర్ కుమార్ కాలనీ, ఆంధ్ర బ్యాంకు కాలనీ, బాబు జగజ్జీవన్ రామ్ కాలనీ, అంబేద్కర్ కాలనీ, భగత్ సింగ్ కాలనీ, గణేష్ నగర్, పెద్దమ్మ గుడి కాలనీ, సీతారాం పురం, ఆనంద్ నగర్, మిధాని కాలనీ, డిఫెన్స్ కాలనీ, సాయి కాలనీ పేజ్ - 1& 2లలో బీఆర్ఎస్ ఇంచార్జి ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ ఇంటింటికీ తిరిగి కారు గుర్తుకు ఓటేసి, సుధీర్ రెడ్డిని గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచారంలో సీనియర్ నాయకులు భాస్కర్ సాగర్, నక్కా రవీందర్ గౌడ్, గుడాల మల్లేష్ , గుత్తా లక్ష్మా రెడ్డి, బాలు నాయక్, పంతు నాయక్ , గుజ్జ జగన్ మోహన్ రెడ్డి, యానాల కృష్ణా రెడ్డి, చండీస్ రెడ్డి, గంగని నగేశ్ , కాటేపక స్కైలాబ్ , అంజలి గౌడ్ , జ్యోతి రెడ్డి, విజయలక్ష్మి, ఉమా యాదవ్, సుజిత, అంజమ్మ, సీతారాం నాయక్, గణపతి, రఫీక్, కళాపూర్ణ, పవన్, బాలకృష్ణ, వెంకటేశ్ , స్వామి, శ్రీకాంత్, సత్తి రెడ్డి, రాకేష్, యాదగిరి, చిరంజీవి, చరణ్, సాయి, రాహుల్, భాస్కర్ గుప్తా, సుమన్ గౌడ్, ప్రకాష్, గాసిరం నాయక్, మధు, ప్రవీణ్ పాల్గొన్నారు.

'అన్ని వర్గాల అభివృద్ధి కేసీఆర్‌తోనే సాధ్యం '

నవతెలంగాణ - సంతోష్ నగర్

అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమని బీఆర్ఎస్ డివిజన్ నాయకులు అన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ దుర్గాభవాని నగర్ రోడ్ నెంబర్ 1 వాటర్ సర్వీస్ సెంటర్ వద్ద ఆదివారం బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేయాలని కార్యకర్తలు, సభ్యులు, నాయకులు ఓటర్లకు అభ్యర్థించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటేసి, బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ ఆలయ డైరెక్టర్ సతీష్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు రోజా రెడ్డి, జంగయ్య, రాఘవచారి, రజిని, చిన్న, శివ, నిశికాంత్, లక్ష్మి, బాలకృష్ణ, అభిమానులు



తెలంగాణలో ప్రజల బతుకులు ఏం మారలేదు

- **ఎల్బీనగర్ బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డి**



నవతెలంగాణ - ఎల్బీనగర్

తెలంగాణలో టీఆర్ఎస్ పార్టీ బీఆర్ఎస్‌గా మారింది..కానీ ప్రజల బతుకులు మాత్రం ఏం మారలేదని ఎల్బీనగర్ బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డి అన్నారు. తెలంగాణ బీసీ కులాల సమన్వయ వేదిక అధ్యక్షులు బొమ్మ రఘురాం నేత ఆధ్వర్యంలో ఆదివారం సామ రంగారెడ్డికి మద్దతు ప్రకటిస్తూ, సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన సామ రంగారెడ్డి మాట్లాడుతూ బీసీలకు సముచిత స్థానం కల్పించే ఏకైక పార్టీ బీజేపీ అని అన్నారు. అంతేకాదు ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్న ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని కొనియాడారు. బడుగు, బలహీన వర్గాలు మొత్తం బీజేపీ వైపే ఉన్నాయని చెప్పారు. ఆచరణకు సాధ్యం కానీ హామీలిస్తూ..బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ప్రజలను మళ్లీ మోసం చేయాలని చూస్తున్నాయని విమర్శించారు. మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత బీజేపీదే అని గుర్తుచేశారు. దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానని మాట తప్పిన కేసీఆర్ ఓ వైపు..ఎస్సీ రిజర్వేషన్‌కు కట్టుబడి ఉన్న నరేంద్ర మోడీ మరోవైపు ఉన్నారని.. ఇద్దరిలో ఎవరు కావాలో ప్రజలే నిర్ణయించుకోవాలని సూచించారు. 18 కుల వృత్తులను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి విశ్వకర్మ కౌశల్ యోజన పథకాన్ని ప్రారంభించిందన్నారు.

రంగా రెడ్డిని గెలిపించుకోవాలి : జనసేన ఎల్బీనగర్ ఇంచార్జి శిరీష

కారు గుర్తుకు ఓటేస్తే ప్రజలను తొక్కుకుంటూ పోతుందని, చెయ్యి గుర్తుకు ఓటేస్తే ప్రజల నెత్తిన చెయ్యి పెడుతుందని, కమలం గుర్తుకు ఓటేస్తే ప్రజలను పువ్వులలో పెట్టి చూసుకుంటుందని జనసేన పార్టీ ఎల్బీనగర్ ఇంచార్జి శిరీష అన్నారు. రాజకీయాన్ని అడ్డుపెట్టుకుని అక్రమ ఆస్తులు సంపాదించి, వాటిని కాపాడుకోవడానికి గెలిచిన తర్వాత పార్టీ మారిన వ్యక్తి ఒక వైపు..16 ఏళ్లుగా ప్రజాసేవలో ఉన్న సామ రంగారెడ్డి మరోవైపు ఉన్నాడని అన్నారు. మోసం చేసిన వారికి ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం నియోజకవర్గంలోని బీఆర్ఎస్ బీసీ యూత్ వింగ్ నాయకులు క్రాంతి యాదవ్, బీఆర్ఎస్ మాజీ వార్డు సభ్యుడు అమర్‌జీ, మల్లేష్, నరేష్, యశ్వంత్, నాగరాజుల ఆధ్వర్యంలో సామ రంగారెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుభాష్ చందర్‌జీ, ఎల్బీనగర్ బీజేపీ కన్వీనర్ కొత్త రవీందర్‌గౌడ్, కొత్తపేట కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్, గడ్డిఅన్నారం కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా నాయకులు దశరథ్ పాగర్, పోల్కం ప్రశాంత్ ముదిరాజ్, గడ్డి అన్నారం డివిజన్ బీజేపీ అధ్యక్షులు ప్రకాశ్, కొత్తపేట డివిజన్ బీజేపీ అధ్యక్షులు రాజేష్, కొత్తపేట ఎమ్మార్పీఎస్ ఇన్‌చార్జి శేఖర్ మాదిగ, చంపాపేట ఎమ్మార్పీఎస్ ఇన్‌చార్జి రాజు మాదిగ, ఎస్సీ మోర్చా కన్వీనర్ గాందె కిరణ్, రజక సంఘం నాయకులు సందీప్, యాదవ మహాసభ సెక్రటరీ రాకేష్ యాదవ్, నాయీబ్రాహ్మణ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సామ రంగారెడ్డిని గెలిపించాలని ప్రచారం



నవతెలంగాణ - వనస్థలిపురం

బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డిని గెలిపించాలని కోరుతూ డివిజన్ పరిధిలోని శ్రీ గాయత్రి నగర్, పాపి రెడ్డి కాలనీ, భవాని ఎంక్లావ్, సచివాలయ నగర్‌లో ఆదివారం బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వనపల్లి శ్రీనివాసరావులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఈ ఎన్నికలలో బీజేపీ పార్టీ గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ ప్రచారంలో డివిజన్ అధ్యక్షులు నవ కిషోర్ రెడ్డి, రాజిరెడ్డి, బొమ్మ రఘురాం నేత, శంకరయ్య గౌడ్, విష్ణువర్ధన్ రావు, శరత్ కుమార్, సందీప్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, పవన్ రెడ్డి, జైపాల్ రెడ్డి, రవిశంకర్, శ్రీధర్ రావు, చందు, శివశంకర్ గౌడ్, వెంకట్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, నరసింహారెడ్డి, రమేష్, నారాయణ, ప్రశాంత్ రెడ్డి, సురేష్ కుమార్, భరత్, ప్రేమ్, భాను, దుర్గాప్రసాద్, శివకుమార్, వికాస్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-ఎల్బీనగర్

చైతన్యపురి డివిజన్‌లోని ఇంద్రానగర్ కాలనీలో బీజేపీ ఎల్బీనగర్ అభ్యర్థి సామ రంగారెడ్డి గెలుపు కోసం ఆదివారం కార్పొరేటర్ రంగా నర్సింహా గుప్తా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఎల్బీనగర్ అభివృద్ధి చెందాలంటే బీజేపీ గెలవాలన్నారు. ఈ ప్రచారంలో బీజేపీ నాయకులు రుద్రారపు శంకర్, వినోద్ యాదవ్, కృష్ణ ప్రకాష్, విష్ణు, మహేష్, శ్రీనివాస్ చారీ తదితరులు పాల్గొన్నారు.



కేసీఆర్ పాలనే తెలంగాణకు శ్రీరామ రక్ష



- మంత్రి సబితా ఇంద్రారెడ్డి



నవతెలంగాణ - చైతన్యపురి

సీఎం కేసీఆర్ పాలనే తెలంగాణ రాష్ట్రానికి శ్రీరామ రక్ష అని మహేశ్వరం బీఆర్ఎస్ అభ్యర్థి, విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఆర్కేపురం డివిజన్ హరి పురి కాలనీకి చెందిన కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన దాదాపు 100 మంది ఆదివారం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ ఆధ్వర్యంలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి మంత్రి గులాబీ కండువాలు కప్పి, పార్టీలోకి ఆహ్వానించింది. అనంతరం మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ఈ పదేండ్ల కాలంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధిని చూసి వివిధ పార్టీలకు చెందిన నాయకులు పెద్ద ఎత్తున బీఆర్ఎస్‌లో చేరుతున్నారని హర్షం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో నిరంతర అభివృద్ధి కొనసాగాలంటే.. మరోసారి మీ అమూల్యమైన ఓటును కారు గుర్తుకు వేసి తనను గెలిపించాలని కోరారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా నియోజకవర్గానికి ప్రయివేట్ సంస్థలను తీసుకువచ్చి..నిరుద్యోగ యువతకు ఎంతో ఉపాధి అవకాశాలు కల్పించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొడుగు శ్రీనివాస్, బాబా గౌడ్, సాగర్, అనిల్, మహ్మద్ అజీమ్, మహమ్మద్ హజారుద్దీన్, అబ్దుల్ నాది, యూసుఫ్ పాషా, చంద్రారెడ్డి, రవీందర్, ఆదిత్య, వంశీ, మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

రూ.40 కోట్లతో అర్బన్ ఫారెస్ట్ పార్కులను అభివృద్ధి చేశాం..

నవతెలంగాణ - ఎల్బీనగర్

నియోజకవర్గంలో రూ.40కోట్లతో అర్బన్ ఫారెస్ట్ పార్కులను అభివృద్ధి చేశామని మహేశ్వరం బీఆర్ఎస్ అభ్యర్థి, విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. సరూర్ నగర్ డివిజన్ వీఎం హెూమ్ గ్రౌండ్ లో ఆదివారం వాకర్స్‌తో కలిసి మంత్రి మార్నింగ్ వాక్ చేశారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ కాంక్రీట్



జంగిల్‌గా మారుతున్న పట్టణ ప్రాంతాల్లో ఆహ్లాదకరమైన వాతావరణంలో ప్రతి ఒక్కరూ సేదతీరేలా, స్వచ్ఛమైన గాలి పొందేలా పార్కుల అభివృద్ధికి, క్రీడా మైదానాల వద్ద సకల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. హైదరాబాద్ మహా నగరంలో గొప్ప విజన్‌తో ముందుకువెళ్తున్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గంలో చెరువుల వద్ద ఓపెన్ జిమ్‌లు, చిన్నారులు ఆడుకోవటానికి క్రీడా పరికరాలు, పచ్చని బయళ్లతో పార్కులను అభివృద్ధి చేశామన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలో 40 కోట్లతో అర్బన్ ఫారెస్ట్ పార్కులను అభివృద్ధి చేశామని చెప్పారు. కాలుష్య రహిత గ్రీన్ మహేశ్వరం కోసం బాటలు వేశామని తెలిపారు. ఈ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి, తనను గెలిపిస్తే మరింత అభివృద్ధికి బాటలు వేస్తానని హామీ ఇచ్చారు.

బీఆర్ఎస్‌లోకి మాజీ అధ్యక్షురాలు..

నవతెలంగాణ - చైతన్యపురి

ఆర్కేపురం డివిజన్ మాజీ అధ్యక్షురాలు చామల శైలజ రెడ్డి ఆదివారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మహేశ్వరం బీఆర్ఎస్ అభ్యర్థి, విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆమెకు గులాబీ కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో సీఎం పదవి కోసం కొట్లాటలే తప్ప.. ప్రజల సంక్షేమం గురించి వారికి పట్టదన్నారు. తర్వాత శైలజ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో మాటలు తప్ప చేతలు లేవని విమర్శించారు. నాయకులకు సరైన గౌరవం లేదన్నారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్‌తోనే సాధ్యమని అన్నారు. ఈ ఎన్నికల్లో సబితా ఇంద్రారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుందామని ప్రజలను కోరారు.

బ్రాహ్మణుల సంక్షేమానికి పెద్దపీట..



నవతెలంగాణ- బడంగ్ పేట్

రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ నాయకత్వంలో బ్రాహ్మణుల సంఘాల సంక్షేమానికి పెద్దపీట వేసినట్లు మహేశ్వరం బీఆర్ఎస్ అభ్యర్థి, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పెద్దబావి మల్లారెడ్డి గార్డెన్‌లో ఆదివారం బ్రాహ్మణ సంఘాల నాయకులు శ్రీధర్ అధ్యక్షతన బ్రాహ్మణ సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి మాట్లాడుతూ బ్రాహ్మణుల కోసం మహేశ్వరం నియోజకవర్గంలో 1100 గజాల స్థలం, 20 లక్షల రూపాయలు ఇచ్చినట్లు తెలిపారు. జంట నగరాల్లో 12 వేల దేవాలయాల్లో దూప, దీప, నైవేద్యాలు జరిగేలా ప్రభుత్వం కృషి చేస్తుందని, పూజారిలకు ప్రోత్సాహకాలు అందిస్తున్నారన్నారు. గోపన్ పల్లిలో బ్రాహ్మణ పరిషత్ భవనం నిర్మించిన ఘనత సీఎం కేసీఆర్ దక్కిందన్నారు. 750 మంది బ్రాహ్మణ విద్యార్థులకు రూ.20 లక్షల చొప్పున ఓవర్సీస్ స్కాలర్ షిప్‌లు ఇచ్చి, విదేశీ విద్యకు ప్రోత్సాహం అందించినట్లు తెలిపారు. మహేశ్వరంలో దేవాలయాల అభివృద్ధికి రూ.10 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు వివరించారు. ఈ ఎన్నికల్లో కారు గుర్తుకే ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆయాచితం శ్రీధర్, ఇరిగేషన్ బోర్డు చైర్మన్ వేణుగోపాల చారి, యువ నేత కార్తీక్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ, బ్రాహ్మణ ఐక్య సంఘాల చైర్మన్ రాఘవ రావు, బ్రాహ్మణ పరిషత్ సభ్యులు హన్మంత్ చార్యులు, ప్రమోద్, మంత్రి రవీందర్ రావు, మాధవి, బ్రాహ్మణ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పేజ్ స్కూల్లో విజ్ఞాన ప్రదర్శన



నవతెలంగాణ- సిటీ బ్యూరో

పేజ్ స్కూల్లో విజ్ఞాన ప్రదర్శనను ఆదివారం నిర్వహించినట్లు ఆ స్కూల్ చైర్మన్ నవీన్ కుమార్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రీ ప్రైమరీ స్కూల్ విద్యార్థులు కిడ్స్ జుంబోరీ అను విజ్ఞాపదర్శన చేశారని వివరించారు.

విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికే ఈ విజ్ఞాన ప్రదర్శనలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులకు చిన్నతనం నుండే చదువు మీద ఆసక్తి కలిగించాలన్నారు. వారి భావి భారత భవిష్యత్‌కు బాటలు వేయాలని అన్నారు. మా స్కూల్ నందు విద్యార్థులు వివిధ రకాల ప్రాజెక్టులను వినూత్నంగా ప్రదర్శించినట్లు వివరించారు. కూడికలు, తీసివేతలు, చంద్రయాన్ 3 మోడలు వివిధ రకాల ఆట బొమ్మలతో కథలు, మరెన్నో ఆసక్తికర విషయాలు ప్రదర్శించారని చెప్పారు. విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలని చిన్నప్పటినుండి అన్ని రంగాల్లోనూ ప్రోత్సహించాలని సూచించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీస్తే..ఉన్నత శిఖరాలు చేరుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులు, వికలాంగులు ఇంటి నుండే ఓటేయ్యొచ్చు

నవతెలంగాణ - ఎల్బీనగర్

తెలంగాణ శాసనసభ ఎన్నికల నేపథ్యంలో వృద్ధులు, వికలాంగులు ఇంటి నుండే ఓటు వేయవచ్చు అని రిటర్నింగ్ అధికారులు అన్నారు. ఈ మేరకు ఆదివారం వారు మాట్లాడుతూ ఓటు హక్కు వినియోగించు కొనుటకు ఫామ్ 12డిని సమర్పించిన వారికి హెూం ఓటింగ్ ప్రక్రియ ఈ నెల 20, 21, తేదీల్లో చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ ప్రక్రియ కోసం 47 టీమ్స్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి టీమ్‌లో ఒక్క సెక్టోరల్ ఆఫీసర్, రూట్ ఆఫీసర్, పోలీస్ అధికారి, వీడియో గ్రాఫర్, మైక్రో ఆబ్జర్వర్లు ఉంటారని పేర్కొన్నారు. ఇందులో భాగంగా సోమవారం నుండి జరగబోయే ఈ కార్యక్రమం చేపటాల్సిన పనులపై చైతన్యపూరిలోని ఎలిమినేటి మాధవ రెడ్డి కమ్యూనిటీ హాల్లో 47 టీమ్స్‌తో సమీక్షా సమావేశం నిర్వహించనున్నారన్నారు. ఈ సమావేశంలో ఈఆర్ఓ రవీందర్ కుమార్, ఆర్ఓ బి. సునీత, తహసీల్దార్ నరేష్ కుమార్, డీటీ ఎన్నికలు, సెక్టోరల్ ఆఫీసర్లు, రూట్ ఆఫీసర్లు, పోలీస్ అధికారులు, వీడియో గ్రాఫర్లు, మైక్రో ఆబ్జర్వర్లు తదితరులు పాల్గొన్నారు.



వికలాంగులకు వీల్ చైర్ పంపిణీ



నవతెలంగాణ-మల్కాజిగిరి

ఈరోజు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు ఎన్.వినయ్ ఆధ్వర్యంలో మల్కాజిగిరికి చెందిన 49 మంది వికలాంగులకు wheel chairs ఇప్పించారు. కళ్యాణ్ బాబు చైర్మెన్ చేతుల మీదగా ఈ వీల్ చైర్ వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ కోర్డినేటర్ ఏరుపల్లి వీల్ చైర్ సహకారంతో ఉప్పల్‌కు చెందిన బ్రో John ఫౌండేషన్ ద్వారా ఈ వీల్ చైర్ పంపిణీ చేశారు. వికలాంగులకు ఇంత సేవా చేస్తున్నందుకు వారు వారి కుటుంబ సభ్యులు ఎల్లవేల సంతోషంగా ఉండాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి తరపున ఆ భగవంతుని కోరుకుంటున్నట్లు తెలిపారు.

విశాల్ సమక్షంలో కాంగ్రెస్‌లో భారీ చేరికలు



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, 132 జీడిమెట్ల విలేజ్ పరిధిలోని వెంకన్నహిల్స్ అసోసియేషన్ సభ్యులు స్వచ్ఛందంగా విచ్చేసి కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కె.పి. విశాల్‌గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా విశాల్‌గౌడ్ మాట్లాడుతూ తమ ఆధ్వర్యంలో కాలనీలో చేసిన అభివృద్ధి గురించి వివరిస్తూ తదుపరి జరగాల్సిన అభివృద్ధి పనులపై భరోసా ఇచ్చారు.గతంలో సహకరించినట్టుగానే ఇకముందు కూడా వెంకన్న హిల్స్ కాలనీవాసులకు సహకరిస్తూ అందుబాటులో ఉంటానన్నారు. ఈ నెల 30వ తేదీన జరిగే శాసనసభ ఎన్నికల్లో చేతి గుర్తుపై ఓటువేసి కొలన్ హన్మంత్ రెడ్డిని అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని కోరారు .భైరగోని గణేష్‌గౌడ్, వి.ఇంద్రసేనారెడ్డి, డా.రమేష్, ఎం.రవి, దొంతి తిరుపతిరెడ్డి, కృష్ణమూర్తి, పి. మల్లేష్, ఎం.శ్రీనివాసచారి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు పెద్దఎత్తున తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ సమైక్యత దినోత్సవం



నవతెలంగాణ-దుండిగల్

జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు పురస్కరించుకొని కుత్బుల్లా పూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్‌లోని సుందరయ్య భవన్‌లో ఆదివారం జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా జాతీయ సమైక్యత దినోత్సవం నిర్వహించారు. ప్రముఖ కవి, నంది అవార్డు గ్రహీత, సినీ రచయిత సాధనాల స్వామి నాయుడు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ కవి ఘంటా మనోహర్ రెడ్డి హాజరై ఇద్దరూ మహిళా కవియిత్రిలు రచించిన జన్ను లక్ష్మి రచించిన కవితా సంపుటి మన తెలుగు పుస్తకాన్ని అలాగే ఎం.అరుణ కుమారి రచించిన అరుణ నయనాలు పుస్తకాలను ప్రముఖ కవి ఘంటామనోహర్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సుందరయ్య భవన్ నిర్వహణ కమిటీ కన్వీనర్ సిహెచ్. మల్లయ్య చారి, సావిత్రిబాయి పూలే గ్రంథాలయ కన్వీనర్ అచ్యుత రామయ్య, కె జయ బాబు, రచయిత్రి సత్యవేణి తదితరులు పాల్గొన్నారు.



కేసీఆర్ లాంటి నాయకుడు కావాలి



- కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కేసీఆర్ లాంటి నాయకుడు కావాలని కేపీహెచ్‌బీ డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం కేపిహెచ్‌బీ డివిజన్లో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావు గెలిపే లక్ష్యంగా కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు ధర్మ రెడ్డి కాలనీ పేస్ ఒకటి నుంచి మూడో ఫేస్ వరకు విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 30వ తేదీన జరుగు ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

అందరికీ అండా బీఆర్ఎస్ జెండా : కార్పొరేటర్

- బీఆర్ఎస్ పాలనలోనే రాష్ట్రం సుభిక్షం
- కార్పొరేటర్ కొలుకుల జగన్



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

రాష్ట్ర ప్రజలందరికీ అండగా బీఆర్ఎస్ జండా నిలుస్తుందని బీఆర్ఎస్ పాలనలోనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు. సాధారణ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ఆదివారం డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో పార్టీ శ్రేణులతో కలిసి బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో కరపత్రాలను ఓటర్లకు అందజేస్తూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ను కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన తొమ్మిదిన్నరేండ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి సాధించిందని ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రగామిగా దిశగా పయనిస్తుందన్నారు. ప్రజలు బీఆర్ఎస్ పాలన కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్ మహిళా అధ్యక్షురాలు బింగి ఇందిరా శ్రీహరి గౌడ్, మాజీ అధ్యక్షులు బొగ్గుల సురేష్ ముదిరాజ్, సుదగాని మల్లేష్ గౌడ్, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లి ఎస్‌సీ కాలనీకి చెందిన కమ్మెట ప్రభు ఆధ్వర్యంలో ఆదివారం ఎండి.అద్వస్, కరణ్, రోషన్, సాయి, సమీర్ ఆకాష్‌లు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

అభివృద్ధి కావాలంటే బీజేపీకి ఓటెయ్యండి

- మాజీ ఎమ్మెల్యే, బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలంగౌడ్



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

అవినీతి పాలన కావాలంటే బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని, అభివృద్ధి పాలన కావాలంటే బీజేపీకి ఓటు వేయాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బీజేపీ అభ్యర్థి, కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ఆదివారం రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధి లోని పలు బస్తీలు, కాలనీల నుండి పెద్ద ఎత్తున వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బిజెపి అభ్యర్థి కూన శ్రీశైలంగౌడ్, బిజెపి రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డాక్టర్. ఎస్. మల్లారెడ్డి ల సమక్షంలో బిజెపిలో చేరారు. వారికి ఆయన కమలం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కూన మాట్లాడుతూ పేదవాడికి పట్టెడన్నం పెట్టని పార్టీ బీఆర్ఎస్ అయితే గత మూడేండ్లుగా ఉచితంగా రేషన్ అందిస్తూ మరో 5 ఏండ్లు పొడిగించిన పార్టీ బీజేపీ అని అన్నారు. కరోనా కష్టకాలంలో పేదలకు ఉచితంగా వ్యాక్సిన్లు అందించి దేశ ప్రజలందరినీ రక్షించిన పార్టీ బీజేపీ అని గుర్తు చేశారు. పార్టీలో చేరిన వారిలో వైయస్సార్ తెలంగాణ పార్టీ నుండి కేఎల్. రమణారెడ్డి , వివిధ పార్టీల నుండి నాగన్న, నరేన్, నరేందర్, కార్తీక్, కిరణ్ యాదవ్, టీం తో పాటు సుమారు 500 మంది బీజేపీలో చేరిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి నందనం దివాకర్, పరుష వేణు, మోతె శ్రీనివాస్ యాదవ్, గరిగే శేఖర్ ముదిరాజ్, ఏర్వ వెంకట్, జగన్ మోహన్ రావ్, జనసేన నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.